http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 23 మే 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## మేడ్చల్ డిప్యూటీ కలెక్టర్ నివాసాల్లో

# ఏసీబీ సోదాలు

- వందల కోట్ల ఆస్తులు గుర్తింపు!
- వంశీమోహన్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసిన ఏసీబీ
- వంశీమోహన్ బంధువులు, సన్నిహితుల కార్యాలయాల్లో సోదాలు
- శేరిలింగంపల్లి, ఇతర ప్రాంతాల్లో ఆర్డీవోగా పనిచేసిన వంశీ మోహన్

హైదరాబాద్

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభుత్వ అధికారులపై ఏసీబీ వేట కొనసాగుతుంది. మొన్న జలమండలి జీఎం అనంతలక్ష్మీ కుమార్ ఏసీబీకి చిక్కగా, తాజాగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిప్యూటీ కలెక్టర్ వంశీ మోహన్ ఆదాయానికి మించిన ఆస్తులకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. సుమారు రూ.100 కోట్లకుపైగా ఆస్తులు పోగుచేసిన ట్లుగా ఆరోపణలున్నాయి. ఏసీబీ అధికారులు వనస్థలిపురంలోని వంశీమోహన్ నివాసంతో పాటు గుంటూరులోని బంధువుల - మిగతా3లో

# కుర్చీ టెన్షన్



- తెలుగు రాష్ట్రాల్లో మంత్రి వర్గ విస్తరణం
- సెంట్రల్ టు స్టేట్ వరకు పొలిటికల్ ఇంట్రెస్టింగ్‌గా మారాయి
- తెలంగాణ క్యాబినెట్ విస్తరణపై ఎప్పటికప్పుడు కొత్త అప్ డేట్ వస్తూనే ఉంది
- చివరకు ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ముహూర్తం ఫిక్స్..
- జూన్ ఫస్ట్ వీక్‌లో క్యాబినెట్ షఫ్లింగ్, ఎక్స్‌ప్యాన్షన్ ఉంటుందని బలమైన టాక్
- ఇటు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నేతలకు.. కేంద్రంలో పవర్‌లో ఉన్న బీజేపీ నేతలకు కుర్చీ టెన్షన్ పట్టుకుందట.
- ఇక 23న తెలంగాణ మంత్రివర్గ సమావేశం ఉన్న నేపథ్యంలో ఇదే వారికి చివరి సమావేశం అవుతుందనే టాక్

హైదరాబాద్

మంత్రి వర్గ విస్తరణ, ప్రక్షాళన..ఈ ఊహాగానాలు.. సెంట్రల్ టు స్టేట్ వరకు పొలిటికల్ ఇంట్రెస్టింగ్‌గా మారాయి. తెలంగాణ క్యాబినెట్ విస్తరణపై ఎప్పటికప్పుడు కొత్త అప్ డేట్ వస్తూనే ఉంది. చివరకు ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ముహూర్తం ఫిక్స్ చేశారని..జూన్ ఫస్ట్ వీక్‌లో క్యాబినెట్ షఫ్లింగ్, ఎక్స్‌ప్యాన్షన్ ఉంటుందని బలమైన టాక్ వినిపిస్తోంది. సేమ్ టైమ్ అటు సెంట్రల్ క్యాబినెట్ షఫ్లింగ్ కూడా పక్కా అంటున్నారు. దీంతో ఇటు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నేతలకు.. కేంద్రంలో పవర్‌లో ఉన్న బీజేపీ నేతలకు కుర్చీ టెన్షన్ పట్టుకుందట. రెండు పార్టీలలో ఇదే అంశంపై చర్చ జరుగుతోంది. ఇంతలోనే గురువారం కేంద్ర క్యాబినెట్ భేటీ జరిగింది. ఇక 23న తెలంగాణ మంత్రివర్గ సమావేశం ఉన్న నేపథ్యంలో ఇదే వారికి చివరి సమావేశం అవుతుందనే టాక్ వినిపిస్తోంది. కేంద్ర క్యాబినెట్‌లో ఊస్టింగ్ ఎవరికి? కొత్తగా ఛాన్స్ దక్కెదెవరికి? తెలంగాణ క్యాబినెట్ ప్రక్షాళనలో పదవి పోయేదెవరిది? అమాత్య యోగం ఎవరిని వరించబోతోందనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది.తెలంగాణ మంత్రివర్గ ప్రక్షాళనలో భాగంగా పలువురు మంత్రులకు ఉద్వాసన తప్పదనే టాక్ ఎప్పటినుంచో వినిపిస్తోంది. - మిగతా3లో

## భారత్, సైప్రస్ సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి

- కొత్త వేగాన్ని అందించడానికి రెడీ: మోదీ
- ఉగ్రవాదం కట్టడికి జాయింట్ వర్కింగ్ గ్రూప్
- ఇది భవిష్యత్ దృష్టితో కూడుకున్న అనుబంధం
- భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం- భారత్‌కు మద్దతు



### రేవంత్ రెడ్డికి భూ దోపిడీ మీద ఉన్న శ్రద్ధ..

# భూమిని నమ్ముకున్న రైతుల మీద లేదు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మొన్నటికి మొన్న రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి భూ హారతి ద్వారా కేసముద్రంలో అసైన్డ్ పట్టాలు ఆక్రమించారు
- ధాన్యం కొనుగోళ్లు చేపట్టక రైతులు పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదు
- సీఎం ధాన్యం కొనుగోళ్లపై చేపట్టిన సమీక్ష తీవ్ర నిరాశకు గురి చేసింది
- డబ్బు సంచుల మీద ఉన్న శ్రద్ధ ధాన్యం సంచుల సేకరణలో లేదు



హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వానికి భూముల దోపడీ మీద ఉన్న శ్రద్ధ దేశానికి అన్నంపెట్టే రైతులపై లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. మొన్నటికి మొన్న రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి భూ హారతి ద్వారా కేసముద్రంలో అసైన్డ్ పట్టాలు ఆక్రమించాడని ఆరోపించారు. శంషాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచరులు 90 ఎకరాల సీలింగ్ భూమిని తహసీల్దార్, కలెక్టర్ స్థాయిలో ఉత్తర్వులు ఇచ్చి వేల కోట్ల భూమిని దోపిడీ ఎలా చేశారో ఏసీబీ దాడిలో దొరికారు. అయినా కూడా - మిగతా3లో



## హెచ్ఎండీఏ పరిధిలోని భూములకు ఈ-వేలం

- ఎకరా కనీస ధర రూ.99 కోట్లు
- 8.24 ఎకరాలకు ఆన్‌లైన్ వేలం షురూ
- ఒక్క పార్సిల్ ద్వారానే రూ.వెయ్యి కోట్లు రాబట్టాలని చూస్తున్న ప్రభుత్వం
- ఇతర ప్రాంతాల్లోనూ అమ్మకానికి సిద్ధం
- నోటిఫికేషన్ జారీ చేసిన హెచ్ఎండీఏ

హైదరాబాద్

మహానగర పరిధిలోని విలువైన భూములను ఆన్‌లైన్‌లో వేలం వేసేందుకు మరోసారి హెచ్ఎండీఏ గురువారం ప్రకటనను జారీ చేసింది. పలు ప్రాంతాల్లో మిగిలిన ప్లాట్లు కొన్ని భూపార్సిళ్లను ఆన్‌లైన్ వేలంలో విక్రయించనున్నట్లు తెలిపింది. ఇందులో భాగంగా షేక్‌పేట్ - మిగతా3లో

# 47 నాటౌట్!

- తెలుగురాష్ట్రాల్లో భానుడి ఉగ్రరూపం..
- ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్.. ఆ టైంలో బయటకొస్తే..
- గత రెండ్రోజులుగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు సూర్యుడు చుక్కలు చూపిస్తున్నారు
- ఉదయం 8 అయిందంటే చాలూ భానుడి భగభగలతో జనాలు ఉక్కరికిబిక్కిరి అవుతున్నారు
- కొన్ని జిల్లాల్లో అయితే ఏకంగా మునుపెన్నడూ లేని విధంగా 47 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.
- ఎండల పట్ల జనాలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.



హైదరాబాద్

తెలుగురాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 8 అయితే చాలూ భానుడు అగ్నిగోళంగా మారిపోతున్నాయి. దీంతో ప్రజలు అడుగుబయటపెట్టాలంటేనే భయపడిపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 43 నుంచి 47 డిగ్రీల వరకు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అత్యధికంగా భద్రాచలంలో దాదాపు 47 డిగ్రీలు వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అయితే రాబోయే ఒకటి రెండ్రోజు పాటు పరిస్థితి ఇలానే ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఆ తర్వాత రుతుపవనాల రాకతో తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం చల్లబడే అవకాశం - మిగతా3లో

## నీట్ లీక్‌పై 'ప్రధాన మంత్రి', 'మంత్రి ప్రధాన్' జవాబుదారీగా ఉండాలి

- ఎన్టీఏ ఒక నేషనల్ ట్రామా ఏజెన్సీగా మారిందని కాంగ్రెస్ విమర్శ
- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన పరీక్షల్లో జరిగిన విస్తృత అవకతవకలకు సంబంధించిన సాక్ష్యాలను కేంద్ర ప్రభుత్వం, ఇతర వ్యవస్థలు అణచివేయడానికి ప్రయత్నిస్తున్నాయి
- నీట్ నిర్వహించే పరీక్షల్లో విచ్చలవిడిగా జరుగుతున్న అవకతవకలు, మోసాలను దాచిపెట్టేందుకు పేపర్ లీక్ మాఫియాతో కుమ్మక్కవుతున్నాయి.
- సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్





## 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

- బంగ్లా, పాక్ సరిహద్దులు ఇక సేఫ్?!
- వచ్చే ఏడాదిలో 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టును ప్రారంభించనున్న కేంద్రం
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెల్లడి
- బీఎస్ఎఫ్ ఏర్పడిన 60వ సంవత్సరంలో మేము ఈ స్మార్ట్ బోర్డర్ ప్రాజెక్టును ప్రారంభించనున్నాం
- పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దులను అభేద్యంగా మారుస్తామని బీఎస్ఎఫ్ దళాలకు నేను హామీ ఇస్తున్నాను

# భారత్, సైప్రస్ సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి

భారత్, సైప్రస్‌లు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచుకున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్, సైప్రస్ అనుబంధం కాలపరీక్షలో పదేపదే నిలుస్తూ వచ్చిందని ఆయన తెలిపారు. ఇప్పుడు భారత్–సైప్రస్ వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటుతో ఇరుదేశాల సంబంధాలకు కొత్త ఆశయాలు, కొత్త వేగాన్ని అందించడానికి సిద్ధమయ్యామని చెప్పారు. మే 20 నుంచి భారత పర్యటనలో ఉన్న సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్, శుక్రవారం దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఈ ద్వైపాక్షిక సమావేశం అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో భారత ప్రధాని ప్రసంగించారు. గత దశాబ్ద కాలంలో భారత్‌లోకి సైప్రస్ పెట్టుబడులు దాదాపు రెట్టింపు అయ్యాయని, ఇది ఇరుదేశాల మధ్య పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమని నరేంద్ర మోదీ తెలిపారు. ఇటీవలె భారత్–యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అనేది రాబోయే రోజుల్లో భారత్ – సైప్రస్‌లకు కొత్త అవకాశాలను సృష్టిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దీని ఊతంతో రాబోయే ఐదేళ్లలో పెట్టుబడులను రెట్టింపు చేయాలనే లక్ష్యాన్ని ఇరుదేశాలు పెట్టుకున్నాయని చెప్పారు.

**ఈ విభాగాల్లో ఎంఓయూలు**

భారత్, సైప్రస్‌లు డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఫిన్‌టెక్ నిర్వాహక వ్యవస్థలు, రీసెర్చ్ హబ్‌లు వంటి విభాగాలతో ముడిపడిన పలు అవగాహనా ఒప్పందాల(ఎంఓయూ)పై సంతకాలు చేశాయని ప్రధాని వెల్లడించారు. సంస్థాగత సహకారాలు, విద్యార్థి మార్పిడి కార్యక్రమాలు, ఉమ్మడి శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించడంపైనా ఎంఓయూలు కుదిరాయన్నారు. ఇరుదేశాల మధ్య చట్టబద్ధమైన వలసలను



ప్రోత్సహించే, అక్రమ వలసలను అరికట్టే ఒప్పందం ఖరారుకు దృఢమైన ఏకాభిప్రాయాన్ని సాధించడంపైనా ఫోకస్ పెట్టాలని నిర్ణయించినట్లు మోదీ తెలిపారు. భారత్– సైప్రస్ మధ్య రాకపోకలు సాగించే వృత్తి నిపుణుల హక్కుల పరిరక్షణకు త్వరలోనే ఒక సామాజిక భద్రతా ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని నిర్ణయించామన్నారు.

**ఉగ్రవాదం కట్టడికి జాయింట్ వర్కింగ్ గ్రూప్**

“ఉగ్రవాదం కట్టడి కోసం ఒక జాయింట్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేసే అంశంపై భారత్– సైప్రస్ మధ్య ఎంఓయూ కుదిరింది. తీవ్రవాద భావజాలం, సరిహద్దు ముప్పులను ఎదుర్కోవడానికి ఈ జాయింట్ వర్కింగ్ గ్రూప్ పనిచేస్తుంది. సైబర్ భద్రత, సముద్ర భద్రత, ఉగ్రవాద నిరోధక నెట్‌వర్క్‌ల బలోపేతం, లక్షిత రక్షణ విస్తరణలలోనూ ఇరుదేశాలు కలిసి పనిచేస్తాయి. భారత్, సైప్రస్‌ల మధ్య స్నేహం బలమైనది. ఇది భవిష్యత్ దృష్టితో కూడుకున్నది. ప్రజాస్వామ్యం, చట్టబద్ధమైన పాలన వంటి విలువలకు కట్టుబడి ఉండాలనే ఉమ్మడి నిబద్ధతపై మా భాగస్వామ్యం ఆధారపడి ఉంది. మేం అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను ప్రగాఢంగా గౌరవిస్తాం. ఈ సూత్రాలను పరిరక్షించడానికి భారతదేశం కట్టుబడి ఉంది” అని ప్రధాని మోదీ తెలిపారు.

**భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం– భారత్‌కు మద్దతు : సైప్రస్**

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలకు తమ మద్దతు ఉంటుందని సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ప్రకటించారు. నేటి ప్రపంచ వాస్తవికతలను ప్రతిబింబించేలా భద్రతా మండలి నిర్మాణంలో మార్పులు జరగాలన్నారు. ప్రపంచ వ్యవహారాల్లో పెరుగుతున్న భారత్ పాత్రకు కూడా తమ మద్దతు ఉంటుందని ఆయన తేల్చి చెప్పారు. సైప్రస్‌ను తిరిగి ఏకీకృతం చేసే ప్రయత్నాలకు భారత్ అందిస్తున్న దీర్ఘకాలిక మద్దతును తాము ఎంతగానో గౌరవిస్తామన్నారు. సైప్రస్ గణతంత్ర రాజ్య స్వాతంత్ర్యం, సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు స్థిరమైన మద్దతును అందిస్తున్న భారత్‌కు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ధన్యవాదాలు తెలియజేశారు.

**ప్రధాని మోదీ సైప్రస్ పర్యటనతో అద్భుత వేగం**

“గత ఏడాది మోదీ సైప్రస్ పర్యటనతో ఇరుదేశాల భాగస్వామ్యం అద్భుతమైన వేగంతో, దృఢ నిశ్చయంతో ముందుకు సాగింది. ఈ భాగస్వామ్యం ఇప్పటికే భద్రత, రక్షణ, సాంకేతికత, ఆవిష్కరణలు, సముద్ర సహకారం, విద్య, ఆర్థిక అనుసంధానం వంటి కీలక రంగాల్లో స్పష్టమైన ఫలితాలను ఇస్తోంది. మౌలిక సదుపాయాలు, నౌకా రవాణా, ఆర్థిక సహకారం వంటి కీలక రంగాల్లో సహకారం కోసం నేటి సమావేశంలో ఒక జాయింట్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేశాం” అని సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ వెల్లడించారు.

# ‘స్మార్ట్ బోర్డర్’ ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

పాకిస్థాన్, బంగ్లాదేశ్‌తో ఉన్న 6,000 కిలోమీటర్ల సరిహద్దును పటిష్టంగా మార్చడానికి కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఆ ప్రాంతాల జనాభా స్వరూపాన్ని మార్చే కుట్రలకు చెక్? పెట్టే విధంగా వచ్చే ఏడాదిలో ‘స్మార్ట్ బోర్డర్’ ప్రాజెక్టును ప్రారంభించనుంది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం ఈ విషయాన్ని వెల్లడించారు. దిల్లీలో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) నిర్వహించిన వార్షిక రుస్తమ్జీ మెమోరియల్ సమావేశానికి హాజరయ్యారు. సరిహద్దు చొరబాట్లపై జీరో టాలరెన్స్ విధానాన్ని ప్రకటిస్తూ, ప్రతి అక్రమ వలసదారుడిని వెనక్కి పంపడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. “బీఎస్ఎఫ్ ఏర్పడిన 60వ సంవత్సరంలో మేము ఈ స్మార్ట్ బోర్డర్ ప్రాజెక్టును ప్రారంభించనున్నాం. పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దులను అభేద్యంగా మారుస్తామని బీఎస్ఎఫ్ దళాలకు నేను హామీ ఇస్తున్నాను. వచ్చే ఏడాదిలోగా పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల వెంబడి ‘బలమైన భద్రతా గ్రిడ్’ను ఏర్పాటు చేయాలని మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. స్మార్ట్ సరిహద్దుకు సాంకేతికత, డ్రోన్లు, రాడార్లు, స్మార్ట్ కెమెరాలు సహాయపడతాయి. ఒక సమస్యను నియంత్రించడం భద్రత కాదు. దానిని మూలాల నుంచి నిర్మూలించడమే నిజమైన విధానం. బీఎస్ఎఫ్ ఇప్పుడు చొరబాటుకు వ్యతిరేకంగా అదే దృఢ సంకల్పంతో ముందుకు సాగాలి.” దేశంలోకి చొరబడిన ప్రతి ఒక్కరినీ గుర్తించి, వారిని భారతదేశం వెలుపలికి పంపిస్తామని అమిత్ షా మరోసారి స్పష్టం చేశారు.



చొరబాటు, పశువుల అక్రమ రవాణా మార్గాలను గుర్తించి, వాటిని అరికట్టేందుకు రాష్ట్ర పోలీసులు, జిల్లా కలెక్టర్లు, గ్రామ అధికారులతో నేరుగా సమన్వయం చేసుకుంటూ తమ నిఘా వ్యవస్థను విస్తరించాలని బీఎస్ఎఫ్‌ను కోరారు. బంగాల్, అసోం, త్రిపుర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటే ఈ భద్రతా వ్యవస్థను సులభతరం చేసుకోవచ్చని అన్నారు. ఈ మేరకు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో హోం మంత్రిత్వ శాఖ త్వరలో సమావేశం కానుందని వివరించారు. గతంలో ప్రకటించిన ఉన్నత స్థాయి జనాభా మిషన్‌ను కేంద్ర ప్రభుత్వం త్వరలో ప్రకటిస్తుందని తెలిపారు. “ఎలాంటి ఆంక్షలు లేకుండా ఏళ్ల తరబడి కొనసాగుతున్న చొరబాట్లను అడ్డుకోవడానికి ఇప్పుడు సమయం ఆసన్నమైంది. నక్సల్ రహిత ఉద్యమాన్ని చేపట్టవద్దని చాలా మంది రిటైర్డ్? పోలీసు అధికారులు నాతో చెప్పారు. ప్రధానమంత్రితో కూడా ఇదే విషయాన్ని చెప్పారు. కానీ భారత ప్రభుత్వం తన నిర్ణయంపై దృఢంగా నిలిచింది. ఐదు దశాబ్దాల నాటి సమస్య ఇప్పుడు ముగింపు దశకు చేరుకుంది. భారతదేశం ఇప్పుడు నక్సల్ రహిత దేశంగా మారింది. ఇప్పుడు చొరబాట్లను ఎదుర్కోవడంలో దీూఖీ కూడా అదే సంకల్పంతో ముందుకు సాగాలి. ప్రధానమంత్రి ‘హై పవర్ డెమోగ్రఫీ మిషన్’ను ప్రారంభించారు. దీనికి సంబంధించిన వివరాలు మరికొన్ని రోజుల్లో ప్రకటిస్తాం. ఈ పథకం ద్వారా గుర్తించిన కీలక ప్రదేశాలు దీూఖీ, సరిహద్దు భద్రతా దళ సిబ్బందికి అందుబాటులోకి వస్తాయి.” “బీఎస్ఎఫ్ ఏర్పడిన నాటి నుంచి యావత్ దేశానికి సంపూర్ణ భద్రతను కల్పిస్తూ, దేశాన్ని ఆందోళన రహితంగా మార్చింది. 1965లో కేవలం 25 బెటాలియన్లతో ప్రారంభమైన బీఎస్?ఎఫ్?, ఇప్పుడు 27 లక్షల మంది సిబ్బందితో బలమైన దళంగా ఎదిగింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సరిహద్దు రక్షక దళంగా అవతరించడం ఎంతో గర్వకారణం. దేశంలోని అత్యంత కష్టతరమైన, సున్నితమైన రెండు సరిహద్దులను కాపాడుతూ బీఎస్ఎఫ్ ఎన్నడూ వెనుకాడలేదు. ఎలాంటి సవాళ్లు ఎదురైనా చివరకు శత్రువు ఓటమిని చవిచూశాడు. మీరు ఎప్పుడూ భారతదేశాన్ని తలవంచనివ్వలేదు. జాతీయ భద్రత అనే ఈ బృహత్ నిర్మాణం మీ అకుంఠిత ధైర్యం, వీరత్వం, అత్యున్నత త్యాగాలపైనే దృఢంగా నిలబడి ఉంది.” అని బీఎస్?ఎఫ్?ను అమిత్ షా కొనియాడారు.

# నీట్ లీక్‌పై ‘ప్రధాన మంత్రి’, ‘మంత్రి ప్రధాన్’ జవాబుదారీగా ఉండాలి

నీట్ పరీక్ష పేపర్ లీక్ కాలేదని ఎన్టీఏ ఉన్నతాధికారులు చేసిన వాదనల నేపథ్యంలో కేంద్రంపై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ అంశాన్ని కప్పిపుచ్చడానికి ‘ప్రధాన మంత్రి’, ‘మంత్రి ప్రధాన్’ ప్రయత్నిస్తున్నారని, ఇందుకు వీరిద్దరిని జవాబుదారీగా ఉండాలని డిమాండ్ చేసింది. ఎన్టీఏ ఒక నేషనల్ ట్రామా ఏజెన్సీగా మారిందని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ అన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన పరీక్షల్లో జరిగిన విస్తృత అవకతవకలకు సంబంధించిన సాక్ష్యాలను కేంద్ర ప్రభుత్వం, ఇతర వ్యవస్థలు అణచివేయడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. నిజాన్ని దాచిపెట్టేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం పేపర్ లీక్ మాఫియాతో కుమ్మక్కైందని విమర్శించారు. నీట్–యూజీ 2026 పేపర్ పూర్తిగా లీక్ కాలేదని, పరీక్షకు ముందు కేవలం కొన్ని ప్రశ్నలు మాత్రమే బయటకు వచ్చాయని చీూూ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి చెప్పిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు.

“2018లో చీూూ ఏర్పడిన నాటి నుంచి మోదీ ప్రభుత్వం, ఇతర అనుబంధ సంస్థలు, నీట్ నిర్వహించే పరీక్షల్లో విచ్చలవిడిగా జరుగుతున్న అవకతవకలు, మోసాలను దాచిపెట్టేందుకు పేపర్ లీక్ మాఫియాతో కుమ్మక్కవుతున్నాయి. గురువారం పార్లమెంటరీ కమిటీకి చీూూ డైరెక్టర్ జనరల్ నీట్–యూజీ 2026 పరీక్ష లీక్ కాలేదని చెప్పినట్లు మీడియా నివేదికల ద్వారా మేము తెలుసుకున్నాము. ఇది నిజమైతే, ఇది అవమానకరమైనది. ఎందుకంటే అసలు పరీక్షలో వచ్చిన డజన్ల కొద్దీ ప్రశ్నలతో కూడిన ‘గెస్ పేపర్’ విద్యార్థుల మధ్య ప్రచారంలో ఉందని స్పష్టంగా తెలుస్తోంది. పరీక్ష తేదీకి చాలా ముందే ఇది జరిగింది. అది లీకే కాకపోతే ఇంకేమిటి మోదీ ప్రభుత్వం ఇప్పుడెందుకు దాన్ని మార్చడానికి ప్రయత్నిస్తోంది మన దేశంలోని లక్షలాది మంది ఆశావహ యువతకు, ఎన్‌టీఏ ఒక నేషనల్ ట్రామా ఏజెన్సీగా మారింది. సీబీఎస్ఈ, ఎన్‌సీఈఆర్‌టీ ఇలా విద్యా మంత్రిత్వ శాఖలోని ఇతర సంస్థలు (కేంద్ర విశ్వవిద్యాలయాలతో సహా) ఏమాత్రం మెరుగ్గా లేవు. వృత్తిపరమైన నైపుణ్యానికి విలువ లేకుండా, సైద్ధాంతిక అనుబంధానికి అధిక ప్రాధాన్యమిచ్చే వ్యక్తి విద్యాశాఖ మంత్రిగా ఉన్నారు. ఈ ఘోర విషాదానికి దానిని కప్పిపుచ్చడానికి జరుగుతున్న ప్రయత్నాలకు ప్రధాన్ మంత్రి, మంత్రి ప్రధాన్ ఇద్దరూ జవాబుదారీగా ఉండాలి. మోదీ ప్రభుత్వం గతంలో నీట్–యూజీ 2024లో వెలుగులోకి వచ్చిన అవకతవకలను కప్పిపుచ్చడానికి ప్రయత్నించింది. అప్పుడే నిజాన్ని ఎదుర్కొని చర్యలు తీసుకుని ఉంటే నీట్ 2026 విషాదాన్ని నివారించి ఉండవచ్చు. 2024లో వెలుగులోకి వచ్చిన రాజస్థాన్‌లోని సికార్ వంటి మోసాల కేంద్రాలనే 2026 కుంభకోణంలో కూడా ఇరికించారు.” “



అంతకుముందు నీట్–యూజీ ప్రశ్నాపత్రం తమ వ్యవస్థ ద్వారా లీక్ కాలేదని జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) డైరెక్టర్ జనరల్ (డీజీ) అభిషేక్ సింగ్ వెల్లడించారు. అంతేగాకుండా పేపర్ లీక్‌కాలేదని, కొన్ని ప్రశ్నలు మాత్రమే బయటికొచ్చాయని తెలిపారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, గురువారం పార్లమెంటరీ స్థాయీ సంఘం ఎదుట హాజరైన ఎన్‌టీఏ అధికారులు ఈ మేరకు చెప్పారు. పరీక్షల వ్యవస్థను బలోపేతం చేసేందుకు చేపట్టిన చర్యలపై అధికారులను పలువురు ఎంపీలు ఈ సందర్భంగా ప్రశ్నించారు. పేపర్ లీక్‌పై వారు ప్రశ్నించగా, తమ వ్యవస్థ ద్వారా కాలేదని సింగ్ వివరణ ఇచ్చారు. అలాంటప్పుడు ఎలా లీకైందని మళ్లీ నిలదీశారు. దీనిపై సీబీఐ దర్యాప్తు జరుపుతోందని ఆయన బదులిచ్చారు. దర్యాప్తు నివేదికను తమ ముందుంచాలని కొందరు ప్రతిపక్ష ఎంపీలు డిమాండు చేయగా, సీబీఐ స్వతంత్ర సంస్థ అని, దాని పనిని అడ్డుకోవద్దని స్థాయీ సంఘంలోని బీజేపీ ఎంపీలు సూచించారు. భవిష్యత్ పరీక్షల నిర్వహణలో జాగ్రత్తల గురించి, ఎన్‌టీఏలో సిబ్బంది కొరతపై స్థాయీసంఘం ప్రశ్నలు సంధించింది. సమావేశానంతరం కమిటీ ఛైర్‌పర్సన్ దిగ్విజయ్ సింగ్ మాట్లాడుతూ, కమిటీ చర్చించిన విషయాలను వెల్లడించలేమని చెప్పారు.

## 30రోజుల్లో రీ-నీట్ నిర్వహణ ఓ సవాల్

**జీరో ట్రస్ట్ పాలసీతో ముందుకెళ్తున్న ఎన్‌టీఏ!**

**పేపర్ లీక్ ఎఫెక్ట్– జీరో ట్రస్ట్ పాలసీతో ఎన్‌టీఏ రీ–నీట్ కసరత్తు**

NATIONAL TESTING AGENCY
Excellence in Assessment

రీ–నీట్ పరీక్షకు నెల కంటే తక్కువ సమయం ఉన్న నేపథ్యంలో, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూూ) జీరో ట్రస్ట్ (ఎవరినీ నమ్మకూడదనే) విధానంతో ముందుకెళ్తోంది. పేపర్ లీక్ వివాదం తర్వాత తలెత్తిన అన్ని రకాల లోపాలను సరిదిద్దడానికి పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నాయి. ముఖ్యంగా నిఘాను పటిష్టం చేయడం, క్రమబద్ధంగా ఆడిట్ నిర్వహించడం, సోషల్ మీడియాను నిశితంగా పర్యవేక్షించడం లాంటి చర్యలు చేపడుతున్నట్లు ఎన్‌టీఏ వర్గాలు తెలిపాయి. జూన్ 21న రీ–నీట్ పరీక్షను నిర్వహించనున్నారు. ఇందుకు సుమారు 30 రోజుల వ్యవధి మాత్రమే ఉంది. అందువల్ల ఇంత తక్కువ సమయంలో మళ్లీ పరీక్ష నిర్వహించడం ఒక పెద్ద లాజిస్టికల్ సవాల్? అని ఏజెన్సీ వర్గాలు తెలిపాయి. సాధారణంగా నీట్? లాంటి పెద్ద తరహా పరీక్షల నిర్వహణకు దాదాపు 6 నెలల ముందస్తు సన్నాహాలు అవసరమవుతాయని పేర్కొన్నాయి. పేరు వెల్లడించడానికి ఇష్టపడని ఒక అధికారి మాట్లాడుతూ, “సమయం వేగంగా అయిపోతోంది. తక్కువ సమయం ఉండడం వల్ల ఏ చిన్న తప్పు జరిగినా, అది పెద్ద విపత్తుగా మారే ప్రమాదం ఉంది” అని అన్నారు.

**లీక్‌పై విద్యార్థుల ఆగ్రహం!**

అంతకు ముందు జరిగిన నీట్?–యూజీ ఎగ్జామ్? పేపర్? లీక్ కావడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి తీవ్ర ఆగ్రహం, ఆవేదన వ్యక్తం అయ్యింది. దీనితో ప్రభుత్వం ఆ పరీక్షను రద్దు చేసి, మళ్లీ ఎగ్జామ్ పెడతామని ప్రకటించింది. అంతేకాదు ఈ కేసుపై సీబీఐ విచారణకు ఆదేశించింది. దీనితో సీబీఐ కొందరు ప్రధాన నిందితులను అరెస్టు కూడా చేసింది. దీనిపై ఇంకా దర్యాప్తు జరుగుతోంది. కాగా, నీట్ లాంటి పరీక్షల నిర్వహణలో అక్రమాలు జరిగి, దాని పారదర్శకత దెబ్బతిన్నప్పుడు త్వరితగతిన తగిన చర్యలు తీసుకోవడం ఎన్‌టీఏ బాధ్యత అని ఆ ఏజెన్సీ వర్గాలే స్పష్టం చేశాయి. “ఎన్‌టీఏ విద్యార్థులను పదేపదే నిరాశపరచలేదు. ఒక వేళ విద్యార్థుల విషయంలో అలా జరిగితే అది ఏమాత్రం న్యాయం కాదు. అందుకే పేపర్ లీక్ ఉదంతం తర్వాత ఎన్?టీ అంతర్గతంగా అన్నింటినీ సరికొత్తగా మార్చింది. మేను అన్ని నిబంధనలను మరింత పటిష్టం చేశాం. క్రాస్–చెకింగ్? విధానాలను పెంచాం. ఏ చిన్న లోపానికి తావు లేకుండా క్రమబద్ధంగా ఆడిట్? నిర్వహిస్తున్నాం. పేపర్ లీక్ కోసం టెలిగ్రామ్? లాంటి సోషల్ మీడియా ప్లాట్?ఫారమ్?లు వాడుతున్న నేపథ్యంలో దర్యాప్తు సంస్థలు వాటిపై కూడా నిఘా వేసి నిశితంగా అన్నీ గమనిస్తున్నాయి. న్యాయంగా, పాదర్శకంగా పరీక్ష నిర్వహించేందుకు ఎన్?టీఏ అన్ని చర్యలు తీసుకుంటోంది. అయితే మేము అన్ని విషయాలను బహిరంగంగా వెల్లడించలేము. ఎందుకంటే అది పేపర్ లీకేజీ మాఫియాకు తెలిసి, వారు జాగ్రత్తపడే అవకాశం ఉంది. ఏవైనా లోపాలు ఉంటే వాటిని వాడుకునే ప్రమాదం ఉంది” అని సదరు పేరు చెప్పడానికి ఇష్టపడని అధికారి తెలిపారు.

**ఇంటిదొంగల మాటేమిటి?**

నీట్ పరీక్ష పేపర్ సెట్ చేసిన ప్రొఫెసర్లతో సహా అంతర్గత వ్యక్తులే పేపర్ లీక్? చేశారని వచ్చిన ఆరోపణలపై ప్రశ్నించగా, సదరు అధికారి కీలక వ్యాఖ్యలు చేశారు. వ్యవస్థలోని దుష్ట శక్తులను (రోగ్ ఎలిమెంట్స్) ఎదుర్కోవడం ఒక సవాల్?తో కూడుకున్న విషయమని అంగీకరించారు. “ఏజెన్సీలో చాలా ఏళ్లుగా పనిచేస్తున్న వ్యక్తులు కూడా మోసానికి ఒడిగట్టవచ్చు. అంతర్గత వ్యక్తులే తప్పు చేస్తే, దానిని అడ్డుకోవడం చాలా సవాల్?గా మారుతుంది. అయితే అలాంటివి మళ్లీ జరగకుండా మేము చర్యలు తీసుకుంటున్నాం” అని అన్నారు. అయితే ప్రశ్నపత్రంలోని ఒక భాగం మాత్రమే లీక్ అయ్యిందని సదరు అధికారి పేర్కొన్నారు. “ఒక వేళ ప్రింటింగ్ ప్రెస్‌లు, బ్యాంకులు లేదా పరీక్ష కేంద్రాల నుంచి లీక్ జరిగి ఉంటే, మొత్తం ప్రశ్నపత్రం లీక్ అయ్యేది. కానీ పేపర్?లోని ఒక భాగం మాత్రమే లీక్ అయ్యేది. అయితే ప్రస్తుతం మేము మొత్తం ప్రక్రియను జీరో ట్రస్ట్? విధానంతో నిర్వహిస్తున్నాం. ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తున్నాం” అని అన్నారు. ఇక పేపర్ లీక్?కు సంబంధించిన అన్ని వాస్తవాలు, దానికి బాధ్యులైన వారి వివరాలు సీబీఐ దర్యాప్తులో బయటపడతాయని సదరు ఏజెన్సీ అధికారి పేర్కొన్నారు. “ఎన్‌టీఏ సీబీఐ దర్యాప్తును ఏవిధంగానూ ప్రభావితం చేయలేదు. ఎన్‌టీఏ ఏం చేస్తోంది అనేది జూన్ 21న నిరూపితమవుతుంది” అని అన్నారు.

## రీ-నీట్ 100 శాతం లోపరహితంగా నిర్వహించడమే మా ప్రభుత్వ లక్ష్యం: ధర్మేంద్ర ప్రధాన్

జూన్ 21న దేశవ్యాప్తంగా మళ్లీ నిర్వహించనున్న నీట్–యూజీ ప్రవేశ పరీక్షను ఎలాంటి తప్పులు, అక్రమాలకు తావులేకుండా 100 శాతం పారదర్శకంగా నిర్వహిస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రకటించారు. పేపర్ లీకేజీల వల్ల నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం దిల్లీలో జరిగిన ఒక విద్యా సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతిభ గల విద్యార్థుల సీట్లను దొంగిలించడానికి చూస్తున్న “పరీక్షల మాఫియా” ఆటలు సాగనివ్వమని మంత్రి హెచ్చరించారు. ఇందుకోసమే ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలు తీసుకుంటోందని చెప్పారు. అలాగే, మే 3న జరిగిన మొదటి పరీక్ష రద్దు కావడం వల్ల దాదాపు 22 లక్షల మంది విద్యార్థులు తీవ్రమైన మానసిక వేదనను గురయ్యారని, వారి బాధను ప్రభుత్వం పూర్తిగా అర్థం చేసుకుందని మంత్రి అన్నారు. లీక్? ఘటనపై తాము విమర్శలను, సవాళ్లను ఎదుర్కొంటున్నామని చెప్పారు. కానీ ఈ వ్యవస్థను సరిదిద్దడం తమ బాధ్యత అని, సమస్యను చూసి కళ్లు మూసుకుని పక్కకు తప్పుకోవడం తమ విధి కాదని ఆయన అన్నారు.

**‘కుట్రల కారణంగా ఒక్క విద్యార్థి కూడా సీటు కోల్పోకూడదు’**

ఇదిలా ఉండగా, వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 3న నిర్వహించిన ‘నేషనల్ ఎలిజిబిలిటీ–కమ్–ఎంట్రన్స్ టెస్ట్’ (అండర్ గ్రాడ్యుయేట్) పరీక్షను లీకేజీ ఆరోపణల నేపథ్యంలో ఎన్?టీఏ రద్దు చేసింది. ఈ వ్యవహారంపై ‘సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్’ (సీబీఐ) దర్యాప్తు జరుపుతోంది. ఇప్పటివరకూ ఈ కేసులో దిల్లీ, జైపూర్, గురుగ్రామ్, నాసిక్, పుణె, లాతూర్, అహిల్యానగర్ ప్రాంతాల నుంచి మొత్తం 10 మంది నిందితులు అరెస్టయినట్లు తెలిసింది. అలాగే జూన్ 21న పునఃపరీక్ష నిర్వహించడానికి షెడ్యూల్ ఖరారు అయ్యింది. అయితే, పరీక్షల నిర్వహణలో లోపాలు జరిగినట్లు గుర్తించిన తర్వాతే పరీక్షను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. విద్యా వ్యవస్థలో అవకతవకలకు పాల్పడేవారు, పరీక్షల మాఫియా పన్నిన కుట్రల కారణంగా, ఒక్క విద్యార్థి కూడా సీటు కోల్పోకూడదని తాము భావించామని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వ పనితీరుపై వస్తున్న విమర్శలను అంగీకరించామని, అయితే ఈ సవాలును ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

**‘మా వ్యవస్థ ద్వారా పేపర్ లీక్ కాలేదు’**

ఇక, నీట్–యూజీ ప్రశ్న పత్రం లీక్ ఆరోపణలపై జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) డైరెక్టర్ జనరల్ (డీజీ) అభిషేక్ సింగ్ స్పందించారు. తమ వ్యవస్థ ద్వారా పేపర్? లీక్ కాలేదని ఆయన పేర్కొన్నారు. గురువారం పార్లమెంటరీ స్థాయీ సంఘం ఎదుట ఎన్‌టీఏ అధికారులు హాజరవ్వగా, పరీక్షల వ్యవస్థను బలోపేతం చేసేందుకు చేపట్టిన చర్యలపై అధికారులను పలువురు ఎంపీలు ప్రశ్నించారు. పేపర్ లీక్‌పై కూడా వారు ప్రశ్నలు సందించారు. ఆ సమయంలో తమ వ్యవస్థ ద్వారా పేపర్? లీక్? కాలేదని సింగ్ వివరణ ఇచ్చారు. అలాంటప్పుడు ఎలా లీకైందని మళ్లీ నిలదీయగా, దీనిపై సీబీఐ దర్యాప్తు జరుపుతోందని ఆయన బదులిచ్చారు. దర్యాప్తు నివేదికను తమ ముందుంచాలని కొందరు ప్రతిపక్ష ఎంపీలు డిమాండు చేయగా, సీబీఐ స్వతంత్ర సంస్థ అని, దాని పనిని అడ్డుకోవద్దని స్థాయీ సంఘంలోని బీజేపీ ఎంపీలు సూచించారు. అలాగే, భవిష్యత్ పరీక్షల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, ఎన్‌టీఏలో సిబ్బంది కొరతపై స్థాయీసంఘం ప్రశ్నలు సంధించింది. సమావేశానంతరం కమిటీ ఛైర్‌పర్సన్ దిగ్విజయ్ సింగ్ మాట్లాడుతూ, కమిటీ చర్చించిన విషయాలను వెల్లడించలేమని ఆయన అన్నారు.

# 47 నాటౌట్..

-మొదటిపేజీ తరువాయి

ఉన్నట్టు తెలుస్తోంది.

ఇక భారీ ఉష్ణోగ్రతల నేపథయంలో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో తోపాటు నల్గొండ ఖమ్మం జిల్లాలో రెడ్ అల్లర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. అలాగే రాష్ట్రంలో మరి కొన్ని ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అయితే 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటితే పర్యావరణ సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఒక్కరోజులోనే రెండు నుంచి మూడు డిగ్రీలు ఉష్ణోగ్రతలు పెరిగినట్టు తెలిపింది.

అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ తెలంగాణ తరహా వాతావరణ పరిస్థితులే కనిపిస్తున్నాయి. అక్కడ కూడా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రలు నమోదవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు 44 నుండి 47 వరకు నమోదయ్యే అవకాశం ఉంది. ఇక గురువారం పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో ఈ సీజన్‌లోనే అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదైనట్టు తెలుస్తోంది.

ఈ నేపథ్యంలో ఏలూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉదయం అంతా ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అయిన



జనాలకు పలు జిల్లాల్లో రాత్రి కురిసిన వర్షం ఉపశమనం కలిగింది. ఇవాళ కూడా పలు జిల్లాల్లో ద్రోణి ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

దేశ వ్యాప్తంగా నమోదవుతున్న భారీ ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలకు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రజలు ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరించింది. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్న పిల్లలు జాగ్రత్తగా ఉండాలి. ఓఆర్ఎస్, లవణాలు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు ఎక్కువగా తీసుకోవడం మంచిదని పేర్కొంది.

# కుర్చీ టెన్షన్



-మొదటిపేజీ తరువాయి

మరికొందరి శాఖల మార్పులు ఉంటాయనే చర్చ ఉంది. సామాజిక సమీకరణాల ఆధారంగా..పనితీరు ఆధారంగా ఇద్దరు, ముగ్గురు మంత్రులను పక్కన పెట్టే అవకాశాలు ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలను రీప్లేస్ చేస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇక క్యాబినెట్‌లో ఇప్పటికే ఖాళీగా ఉన్న రెండు బెర్తులను కూడా భర్తీ చేసే ఛాన్స్ ఉందట. మొత్తంగా ఐదు మంత్రి పదవుల భర్తీ జరగనుందనేది కాంగ్రెస్ నేతల అంచనా. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆది శ్రీనివాస్, రామచంద్రునాయక్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు బీర్ల అయిలయ్య, సుదర్శన్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, విజయశాంతి పేర్లు మంత్రివర్గ రేసులో బలంగా వినిపిస్తున్నాయి.ఇక కేంద్ర క్యాబినెట్‌లో తెలంగాణ నుంచి క్యాబినెట్ ర్యాంక్‌తో జి.కిషన్ రెడ్డి, సహాయశాఖ మంత్రిగా బండి సంజయ్ ఉన్నారు. జాతీయ ప్రయోజనాలు.. రాష్ట్రంలోని పార్టీ అవసరాలను దృష్టిలో పెట్టుకొని కేంద్రమంత్రి వర్గంలో మార్పులు, చేర్పులు చేస్తారనే టాక్ బలంగా వినిపిస్తోంది. కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ని పార్టీకి పని చేసేలా చేసి.. వారి స్థానాల్లో కొత్త వారికి అవకాశాలు ఇస్తారని కమలం పార్టీలో జోరుగా చర్చ నడుస్తోంది. అయితే కిషన్‌రెడ్డి, సంజయ్‌ని తప్పిస్తే..వారి స్థానంలో..అదే సామాజికవర్గానికి చెందిన నేతలకు చోటు కల్పిస్తారని అంటున్నారు. కిషన్ రెడ్డి ప్లేస్‌లో డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్ రెడ్డిల పేర్లు బలంగా విన్పిస్తున్నాయి.కిషన్ రెడ్డి బెర్తుకు ఢోకా ఉండకపోవచ్చని..ఆ మేరకు ఆయనకు క్లారిటీ ఇచ్చారనే టాక్ కూడా నడుస్తోంది. ఇక బండి సంజయ్ ప్లేస్‌లో ధర్మపురి అరవింద్ లేదా ఈటల రాజేందర్‌కు ఛాన్స్ దక్కొచ్చన్న ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర అధ్యక్ష పదవి దక్కకపోవడంతో..తనకు కేంద్రమంత్రి పదవి ఇస్తారని ఈటల బలంగా నమ్ముతున్నారట. ఏదేమైనా..గురువారం జరిగిన కేంద్ర క్యాబినెట్ భేటీ..23న జరిగే రాష్ట్రమంత్రి వర్గ సమావేశం..ఎవరెవరికి ఆఖరి క్యాబినెట్ భేటీ కాబోతోందో చూడాలి.

# మణుగూరు-రామగుండం రైల్వే లైన్



**కరీంనగర్ :** రామగుండంలో రైలు ఎక్కి మేడారంలో మొక్కులు చెల్లించుకొని, ఆ తర్వాత భద్రాచలంలో రైలు దిగి రాముణ్ని దర్శించుకుంటే..? భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) స్టేషన్లో రైలు ఎక్కి విశాఖపట్నంలో దిగి బీచ్‌లో ఎంజాయ్ చేసి.. మళ్లీ భద్రాచలం రోడ్ మీదుగానే రామగుండం వెళ్లిపోతే..? ఊహ భలే ఉంది కదా. కొత్తగా ఏర్పాటు కానున్న రామగుండం-మణుగూరు రైల్వే లైన్‌తోపాటు.. ఇప్పటికే రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన భద్రాచలం రోడ్-కొవ్వూరు రైల్వే లైన్ ఏర్పాటయితే ఈ కల త్వరలోనే సాకారం కానుంది. తెలంగాణలో మరో కొత్త రైల్వే మార్గం అందుబాటులోకి రానుంది. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలు, పారిశ్రామిక కేంద్రాలను కలుపుతూ కొత్త రైల్వే లైన్ ఏర్పాటు కానుంది. మణుగూరు-రామగుండం కొత్త రైలు మార్గాన్ని ఐదేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రూ.5818.45 కోట్లు ఖర్చయ్యే ఈ ప్రాజెక్టును పబ్లిక్-ప్రయివేట్ భాగస్వామ్యంలో పూర్తి చేయనున్నారు. 207.8 కిలోమీటర్ల పొడవైన ఈ రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే.. మణుగూరు-రామగుండం మధ్య 90 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ప్రస్తుతం మణుగూరు నుంచి రామగుండం వెళ్లడానికి భద్రాచలం రోడ్, కాజీపేట మీదుగా చుట్టూ తిరుగుతూ ప్రయాణించాల్సి వస్తోంది.కొత్త రైల్వే అందుబాటులోకి వస్తే భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి జిల్లాల్లోని మారుమూల గిరిజన ప్రాంతాలకు రైలు సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. గిరిజనుల అతిపెద్ద జాతర జరిగే మేడారం ప్రాంతానికి రైలులో వెళ్లొచ్చు. మంథని, భూపాలపల్లి, మేడారం, తాడ్వాయి, గోపాలరావుపేట మీదుగా ఈ రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ రైలు మార్గం న్యూఢిల్లీ-చెన్నై మార్గంలోని విజయవాడ-నాగ్‌పూర్ సెక్షన్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది.ప్రజా రవాణాతోపాటు బొగ్గు, ఎరువులు, ఆహార ధాన్యాలు, ఖనిజాల ఎగుమతులకు ఈ రైల్వే మార్గం కీలకం కానుంది. పెద్దపల్లి, ములుగు జిల్లా ప్రజలు మేడారం, భద్రాచలం లాంటి ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశాలకు తక్కువ ఖర్చుతో, సౌకర్యవంతంగా వెళ్లడానికి వీలవుతుంది.ఏడాదిలోగా భూసేకరణ చేపట్టాలని.. మరో నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని రైల్వే శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. భూసేకరణ, అనుమతులు, డీపీఆర్ రూపకల్పన లాంటి పనులను రైల్వే శాఖ చూసుకుంటుంది. రైలు మార్గం నిర్మాణం, నిధుల సమీకరణతోపాటు 45 ఏళ్లపాటు ఈ రైలు మార్గ నిర్వహణ బాధ్యతను ప్రయివేట్ సంస్థకు అప్పగిస్తారు. రైల్వే శాఖ పీపీపీ మోడల్‌కు సంబంధించి ప్రతిపాదనలను రూపొందించిన తర్వాత టెండర్లను ప్రారంభిస్తారు. ఈ కొత్త రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే.. మారుమూల గిరిజన ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ లభిస్తుంది. భద్రాచలం నుంచి రామగుండం చేరుకోవడం సులభం అవుతుంది. ఒడిశాలోని మల్కన్‌గిరి నుంచి భద్రాచలం- పాండురంగాపురం వరకు 186 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్‌కు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ లైన్‌కు సంబంధించి ఫైనల్ లొకేషన్ సర్వే పూర్తయ్యింది. అలాగే భద్రాచలం రోడ్ (కొత్తగూడెం), డోర్నకల్ స్టేషన్ల మధ్య డబుల్ లైన్ పనులు జరుగుతున్నాయి. దీంతోపాటు భద్రాచలం రోడ్ నుంచి ఆంధ్రాలోని కొవ్వూరు వరకు రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే తెలంగాణలోని సత్తుపల్లి వరకు 56 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ ఏర్పాటు చేశారు. ఈ మార్గాన్ని బొగ్గు రవాణా కోసం ఉపయోగిస్తున్నారు. సత్తుపల్లి నుంచి కొవ్వూరు రైల్వే లైన్ కోసం డీపీఆర్ సిద్ధమైంది. భద్రాచలం రోడ్-కొవ్వూరు లైన్ అందుబాటులోకి వస్తే హైదరాబాద్, విశాఖపట్నం నగరాల మధ్య 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.మరో 5-10 ఏళ్లలో ఈ మూడు రైల్వే మార్గాలు పూర్తయితే.. భద్రాచలం రోడ్ మీదుగా విశాఖ నుంచి రామగుండం, హైదరాబాద్ లాంటి నగరాలకు రైళ్లను నడపొచ్చు. గోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్ర జిల్లాలకు.. ఉత్తర తెలంగాణ ఏజెన్సీ ప్రాంతాలకు, ఒడిశాలోని గిరిజన ప్రాంతాలకు భద్రాద్రి జిల్లాలోని రైల్వే స్టేషన్లు జంక్షన్‌లా మారతాయి.రామగుండం రైల్వే స్టేషన్‌కు ఉత్తర భారతదేశంలోని న్యూఢిల్లీ, ఆగ్రా, లక్నో, వారణాసి, గ్వాలియర్, నాగ్‌పూర్, ముంబై లాంటి కీలక నగరాలతోపాటు.. సౌతిండియాలోని చెన్నై, బెంగళూరు, తిరువనంతపురం లాంటి కీలక నగరాలతో రైల్వే పరంగా అనుసంధానం ఉంది. ఈ కొత్త రైల్వే మార్గం అందుబాటులోకి వస్తే రామగుండం నుంచి విశాఖపట్నం, రాజమండ్రి లాంటి నగరాలకు దూరం తగ్గడంతోపాటు కనెక్టివిటీ మెరుగవుతుంది.

## ఇక రణమే.... భగీరథ్ చిచ్చు...

**హైదరాబాద్ :** తెలంగాణలో మూడు ప్రధాన పార్టీలున్నాయి. అయితే బీజేపీ ? బీఆర్ఎస్ ఒక్కటేనని అధికార కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ ఆరోపిస్తూ వస్తోంది. ఆ రెండు పార్టీల మధ్య తెరవెనుక పొత్తు ఉందని చెప్తూ వచ్చింది. అయితే ఇప్పుడు అలాంటి ఊహాగానాలకు తెరపడింది. బండి భగీరథ్ కేసు వ్యవహారం ఆ రెండు పార్టీల మధ్య గ్యాప్ పెంచేసింది. భగీరథ్‌పై నమోదైన కేసు, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు రాష్ట్రంలో పొత్తుల సమీకరణాలను మార్చేసినట్లు అర్థమవుతోంది. ఢిల్లీ పెద్దలపై ఈగ వాలనివ్వకుండా కేవలం రాష్ట్ర స్థాయి నేతలనే టార్గెట్ చేస్తూ వస్తున్న గులాబీ బాసులు.. ఒక్కసారిగా రూట్ మార్చారు. తాజా పరిణామాలతో తెలంగాణ పీఠం కోసం పక్కాగా త్రిముఖ పోరు ఖాయమనే విషయం స్పష్టమైంది.బండి భగీరథ్ ఉదంతాన్ని ఒక సాధారణ లీగల్ ఇష్యూగా వదిలేయడానికి బీఆర్ఎస్ అస్సలు సిద్ధపడలేదు. దొరికిన అస్త్రాన్ని పదునుపెట్టి కమలనాథుల గుండెల్లో దింపింది. బండి సంజయ్‌ను కేంద్ర మంత్రిమండలి నుంచి బర్తరఫ్ చేయాలంటూ స్వయంగా కేటీఆర్ రంగంలోకి దిగడం, రాష్ట్రవ్యాప్తంగా గులాబీ కేడర్ రోడ్లపైకి వచ్చి నిరసనలతో హోరెత్తించడం చూసి బీజేపీ మైండ్ బ్లాంక్ అయింది. తమతో సయోధ్య, గియోధ్య లాంటి ముచ్చట్లేవీ లేవని, అవకాశం దొరికితే చట్టపరమైన ఉచ్చులతో రాజకీయ సమాధి కట్టడానికి బీఆర్ఎస్ ఎంతకైనా తెగిస్తుందనే చేదు నిజం ఢిల్లీ పెద్దలకు ఈ దెబ్బతో అర్థమైంది.ఈ దెబ్బతో బీజేపీ అధిష్టానం తన సాఫ్ట్ కార్నర్ వ్యూహాన్ని చెత్తబుట్టలో పారేసింది. ఇప్పటివరకు బీఆర్ఎస్ పట్ల ప్రదర్శిస్తూ వచ్చిన వ్యూహాత్మక నిశ్శబ్దాన్ని బద్దలు కొట్టాలని ఢిల్లీ బాసులు డిసైడ్ అయ్యారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన చారిత్రాత్మక విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్న కమలదళం.. తన నెక్స్ట్ మెయిన్ టార్గెట్‌గా తెలంగాణను ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. బెంగాల్ తరహాలోనే ఇక్కడ కూడా ప్రత్యర్థులను తుడిచిపెట్టే అగ్రెసివ్ పాలిటిక్స్‌కు తెరలేపింది. బీఆర్ఎస్ వేసిన రివర్స్ గేర్ కమలనాథులను మరింత రెచ్చగొట్టడంతో.. ఇక గులాబీ పార్టీని క్షేత్రస్థాయిలో నామరూపాలు లేకుండా చేయడమే ఏకైక ఎజెండాగా బీజేపీ తన అసలైన రాజకీయ వేట ప్రారంభించబోతున్నట్టు సమాచారం. బండి భగీరథ్ పోక్సో కేసు సెగలు కాస్త చల్లబడటమే ఆలస్యం.. బీఆర్ఎస్ పై బీజేపీ ప్లాన్ అమలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.మొత్తానికి బండి భగీరథ కేసు కేవలం ఒక వ్యక్తిగత వివాదంగా మిగిలిపోలేదు. తెలంగాణ భవిష్యత్తు పొత్తుల పటాన్ని, పొలిటికల్ రూట్ మ్యాప్‌ను మార్చేసిన ఒక బిగ్గెస్ట్ టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. ఇకపై ఎలాంటి లోపాయికారీ పొత్తులకు ఛాన్స్ ఉండకపోవచ్చు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒంటరిగానే రణరంగంలోకి దూకడం పక్కాగా కనిపిస్తోంది.

## రేవంత్ రెడ్డికి భూ దోపిడీ మీద ఉన్న శ్రద్ధ.. భూమిని నమ్ముకున్న రైతుల మీద లేదు

-మొదటిపేజీ తరువాయి

ఇలాంటి వాటిపై రేవంత్ రెడ్డి దృష్టి పెట్టడని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టక రైతులు పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం ధాన్యం కొనుగోళ్లపై చేపట్టిన సమీక్ష తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. డబ్బు సంచుల మీద ఉన్న శ్రద్ధ ధాన్యం సంచుల సేకరణలో లేదని మండిపడ్డారు. తెలంగాణ వ్యాప్తంగా వడ్లు కొనక 45 రోజుల్లో 10 మంది చనిపోతే ఒక్కరు కూడా చనిపోలేదని సివిల్ సప్లైస్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సిగ్గు లేకుండా అబద్ధాలు ఆడుతున్నారు. మంత్రి సొంత జిల్లాలో మహ్మద్ నసీరుద్దీన్ అనే రైతుల ధాన్యం రాశిపైనే మృతి చెందాడన్నారు.

జనగామ జిల్లా ఏనెబావిలో కాంటాలు పెట్టడంలేదని కాంగ్రెస్ కార్యకర్తలే ఆందోళన చేరన్నారు. ఇనేక సంఘటనలు జరిగాయన్నారు. ఓ కాంగ్రెస్ నాయకుడు మా పార్టీ నాయకుడికి ఫోన్ చేసి, ధాన్యం ప్రభుత్వం కొనుడు ఎందయ్యా, మాకు లేని పని పెట్టిండు మీ కేసీఆర్ అని చెప్తున్నాడు ఓ కాంగ్రెస్ నాయకుడు మా పార్టీ నాయకుడికి ఫోన్ చేసి ధాన్యం ప్రభుత్వం కొనుడు ఎందయ్యా, మాకు లేని పని పెట్టిండు మీ కేసీఆర్ అని చెప్తున్నాడు. రాష్ట్రంలో ఇప్పటివరకు 35% ధాన్యం కూడా కొనుగోలు చేయలేదన్నారు.

కానీ రేవంత్ రెడ్డి, అతని మంత్రులు 80% కొనుగోలు చేశామని అబద్ధాలు చెప్తున్నారని మండిపడ్డారు. రైతుల ఇబ్బందుల మీద అవగాహన లేకుండా రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఊరికైనా పోదాం.. ఎక్కడన్నా మీరు చెప్పినట్లు 80 శాతం పంట కొనుగోళ్లు చేశారని నిరూపిస్తే మేము ఏ శిక్షకైనా సిద్ధమని రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఛాలెంజ్ విసిరారు. రేవంత్‌లో అగౌరవంగా మాట్లాడే భాష తనకు రాదన్నారు.

## హెచ్‌ఎండీఏ పరిధిలోని భూములకు ఈ-వేలం

-మొదటిపేజీ తరువాయి

మండలం హకీంపేట గ్రామంలోని సర్వే నంబరు 102/1లోని 8 ఎకరాల 24 గుంటల భూమిని హెచ్ఎండీఏ అమ్మకం చేయనుంది. ఇక్కడ కనీస ధర రికార్డుస్థాయిలో చూపడం ప్రస్తుతం ఆసక్తిగా మారింది. ఎకరా ధరను ఏకంగా రూ.99 కోట్లుగా కోట్ చేయడం ఇప్పుడు ఆశ్చర్యపరుస్తుంది. మొత్తం 8.24 ఎకరాల భూమి కనీస ధరే దాదాపు రూ.851 కోట్లుగా ఉండేవిధంగా హెచ్ఎండీఏ నిర్ణయించింది. ఈ ఒక్క పార్సిల్ ద్వారానే సమారు రూ.వెయ్యి కోట్ల వరకు ఆదాయం ఆర్జించాలని భావిస్తోంది. ఇంకా తమ పరిధిలోని పలు ప్రాంతాల్లో భూములు, ప్లాట్లను విక్రయించనున్నట్లు హెచ్ఎండీఏ పేర్కొంది.

**ఎక్కడెక్కడ భూముల వేలం అంటే..**

శంకర్‌పల్లి పరిధిలో మోకిలా లే అవుట్‌లో సర్వే నంబరు 96/ఏలో 100 ప్లాట్లను హెచ్?ఎండీయే విక్రయించనుంది. ఒక్కో ప్లాట్ విస్తీర్ణం 300 నుంచి 500 చదరపు గజాల వరకు ఉంటుంది. కనీస ధర చదరపు గజానికి రూ.50 వేలుగా నిర్ణయించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బౌరంపేట్‌లో 2,420 చదరపు గజాలు(కనీస ధర రూ.30 వేలు), అదే జిల్లా కుత్బుల్లాపూర్‌లోని సూరారంలో సర్వే నంబరు 694లోని 4840 చదరపు గజాలు(కనీస ధర రూ.60 వేలు), పీర్జాదిగూడలోని సర్వే నంబరు 199లో 2,057 చదరపు గజాలు(కనీస ధర రూ.40 వేలు), ఇదే సర్వే నంబరులో 726 చదరపు గజాలు(చదరపు గజానికి రూ.40 వేలు)గా పేర్కొన్నారు. శేరిలింగంపల్లి మండలం చందానగర్‌లోని సర్వే నంబరు 174లో 484 చదరపు గజాలు (కనీస ధర రూ.60 వేలు), గండిపేట మండలం బైరాగిగూడలో 2,420 చదరపు గజాలు (కనీస ధర రూ.50 వేలు), గండిపేట మండలం నార్సింగిలో సర్వే నంబరు 57లో 5,687 చదరపు గజాలు (కనీస ధర రూ.45 వేలు)గా నిర్ణయించారు. మేడ్చల్-మల్కాజిగిరి ప్రాంతంలోని మేడిపల్లి లే అవుట్‌లో 68 ప్లాట్లను వేలంలో విక్రయించనున్నారు. ఇందులో కనీసం 231 నుంచి 643 చదరపు గజాల వరకు అందుబాటులో ఉన్నాయి. కనీస ధర చదరపు గజానికి రూ.45 వేలుగా నిర్ణయించారు.

**భారీగా డాక్యుమెంట్ ఫీజు పెంపు**

గతంలో హెచ్ఎండీఏ పలు ప్రాంతాల్లో భూములు వేలం వేసినప్పుడు ధర భారీగా పెంచి తర్వాత మళ్లీ విరమించుకున్నారు. హెచ్ఎండీఏ భూముల పక్కన ఉన్న తమ భూముల ధరలు పెంచుకునేందుకు కొంతమంది ఇలా వేలం పాటలో పాల్గొని కృత్రిమంగా ధరలు సృష్టిస్తున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున ఉన్నాయి. దీంతో ఈసారి బిడ్ డాక్యుమెంట్ ఫీజు భారీ స్థాయిలో పెంచారు. ఒకసారి బిడ్ డాక్యుమెంట్(జీఎస్టీతో కలిపి) చెల్లించిన తర్వాత తిరిగి వాపసు చేయడం లాంటివి ఉండవు. రిజిస్ట్రేషన్లు జూన్ 15 నుంచి 27 వరకు, ఆన్‌లైన్‌లో వేలం ప్రక్రియ జూన్ 17 నుంచి 29 వరకు నిర్వహించనున్నట్లు హెచ్?ఎండీఏ పేర్కొంది. వివరాల కోసం హెచ్ఎండీఏ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సంబంధిత అధికారులు తెలిపారు.

## మేడ్చల్ డిప్యూటీ కలెక్టర్ నివాసాల్లో ఏసీబీ సోదాలు



-మొదటిపేజీ తరువాయి

ఇళ్లల్లో ఏక కాలం లో తనిఖీలు నిర్వహించారు. శేరిలింగంపల్లితో పాటు ఇతర ప్రాంతాల్లో ఆర్డీవోగా పనిచేసిన వంశీ మోహన్ ఆ సమయంలో అధికార దుర్వినియోగానికి పాల్పడి పెద్ద ఎత్తున ఆస్తుల కూడబెట్టినట్లుగా ఆరోపణలు ఎదుర్కొన్నారు.

వంశీమోహన్ నివాసాల్లో ఏసీబీ సోదాలు : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్?లోని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వంశీ మోహన్?పై ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు వేళ అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. వంశీ మోహన్‌కు సంబంధించి ఏడు ప్రాంతాల్లోని 8 ఇళ్లలో ఏసీబీ తనిఖీలు చేపట్టింది. ఏసీబీ డీఎస్పీ లక్ష్మీకాంత్ రెడ్డి నేతృత్వంలో ఈ సోదాలు జరిగాయి. 2019 నుంచి 2023 వరకు వంశీ మోహన్ షేర్లింగంపల్లి తహసీల్దారుగా పనిచేశారని ఆ నాలుగు సంవత్సరాల కాలంలో భూములకు సంబంధించిన అనుమానాస్పద ట్రాన్సాక్షన్ లపై పిర్యాదులు అందాయని అధికారులు తెలిపారు. హైదరాబాద్ తో పాటు వివిధ ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయని సోదాల పూర్తయ్యాక అనంతరం అక్రమాస్తులకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. “2019- 2023 వరకు వంశీమోహన్ శేరిలింగంపల్లి తహసీల్దారుగా పనిచేశారు. భూములకు సంబంధించిన అనుమానాస్పద లావాదేవిలపై ఫిర్యాదులు అందాయి. సోదాలు పూర్తయ్యాక అక్రమాస్తుల వివరాలు వెల్లడిస్తాం. ఏపీలోని గుంటూరులో వంశీ మోహన్ మామ ఇంటిలో కూడా సోదాలు చేపట్టాం”- ఏసీబీ డీఎస్పీ

**8 ఎకరాల భూమి కాజేసినట్లు ఆరోపణలు**

ఇవాళ ఉదయం నుంచే వంశీమోహన్?కు సంబంధించిన నివాసాల్లో సోదాలు జరుగుతున్నాయి. గుంటూరులోని ఆయన మేనమామ ఇంట్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారా లేదా అనేదానిపై సోదాల్లో స్పష్టత వస్తుందని అధికారులు చెబుతున్నారు. వంశీమోహన్?కు సంబంధించినటువంటి బ్యాంక్ అకౌంట్స్, ఖాతాల్లో ఉన్న నగదు వెరిఫై చేస్తున్నట్లుగా ఏసీబీ అధికారులు తెలిపారు.

శేరిలింగంపల్లితో పాటు ఇతర ప్రాంతాల్లో ఆర్డీవోగా పనిచేసిన వంశీమోహన్ పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆస్తులు కొల్లగొట్టారని ఆరోపణలు ఉన్నాయి. అబ్దుల్లాపూర్?మెట్, పిగ్లీపురంలో 8 ఎకరాల భూమిని కాజేసినట్లుగా ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఆ భూమిని తన మామ పేరిట రిజిస్ట్రేషన్ చేయించి రియల్టర్?కు ధారాదత్తం చేశారని తెలుస్తోంది. ఓ రియల్టర్ నుంచి 10 ప్లాట్లు గిఫ్ట్? డీడ్ తీసుకున్నట్లు ఏసీబీ గుర్తించినట్లుగా తెలుస్తోంది.

వంశీమోహన్ నివాసాలతో పాటు అబ్దుల్లాపూర్ మెట్ తహసీల్దార్ కార్యాలయంలో ఇంకా సోదాలు కొనసాగుతున్నాయి. పెద్ద ఎత్తున నగదు, బంగారం, వెండి ఆభరణాలు ఉన్నట్లుగా సమాచారం.

# సంపాదకీయం

## జెన్-జెడ్ ఉద్యమంగా కాక్రోచ్ జనతా పార్టీ

ఒక వ్యక్తికి వచ్చే కోపం.. పదిమందికి వస్తే అది ఉద్యమంగా మారుతుంది. ఆ తర్వాత అనేక గళాలు దానికి తోడైతే అప్పుడు దాన్ని తీవ్రత మారిపోతూ ఉంటుంది. ఇటువంటి ఉద్యమాలు ఈ ప్రపంచంలో చాలా జరిగాయి. చాలా మార్పులకు కారణమయ్యాయి. వ్యక్తులను దించేశాయి. వ్యవస్థలను మార్చేశాయి. నిద్రాణమైన సమాజాన్ని చైతన్యవంతం చేశాయి. అందుకే ఆగ్రహం అనేది ఒక వ్యక్తిలో అర్థవంతంగా కలిగితే కచ్చితంగా అది వ్యవస్థను మారుస్తుందని నిపుణులు అంటుంటారు.మనదేశంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నిరుద్యోగ యువతను బొద్దింకలుగా పోల్చారు. ఆ తర్వాత సోషల్ మీడియాలో ప్రచారం వేరే విధంగా మొదలైంది. కాక్రోచ్ అని సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యలు జనరేషన్ జెడ్ లో ఆగ్రహాన్ని కలిగించాయి. ఆ తర్వాత సామాజిక మాధ్యమాలలో క్యాంపెయిన్ మొదలైంది. ఆ ఉద్యమం ఇప్పుడు ప్రకంపనలకు దారితీస్తోంది.. ఏకంగా కాక్రోచ్ జనతా పార్టీ ఏర్పాటయింది. కాకపోతే అది సోషల్ మీడియాలో మాత్రమే. ఈ పార్టీకి వ్యవస్థాపకుడిగా అభిజిత్ దీప్కేసోషల్ మీడియాలో ఇప్పుడు ఎక్కడ చూసినా ఒకటే పేరు వినిపిస్తోంది. అదే కాక్రోచ్ జనతా పార్టీ. ఈ సెటైరికల్ వెబ్‌సైట్ కొద్దిరోజుల్లోనే 'బొద్దికల పార్టీ'గా భారతదేశంలోని సోషల్ మీడియాలో సంచలనాలు నమోదు చేస్తోంది. అభిజిత్ దీపక్ అనే వ్యక్తి కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు, కన్వీనర్ అని ఆ పార్టీ వెబ్‌సైట్ చూపుతోంది. అయితే, ఇది ఇన్‌స్టాగ్రామ్‌లో సరికొత్త సంచలనాలు నమోదు చేస్తుంది.ఒక పార్టీ అధికారంలోకి రావాలంటే జనాలు ఓట్లు వేయాలి.. ప్రత్యర్థి పార్టీకి మించి ఓట్లు వస్తేనే అధికారాన్ని దక్కించుకోవడానికి సాధ్యమవుతుంది. అలాకాకుండా కేవలం సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను చూసి అధికారంలోకి వస్తామనుకుంటే అంతకు మించిన భ్రమ ఇంకొకటి ఉండదు. సోషల్ మీడియా ప్రామాణికమైతే ఇన్స్టాగ్రామ్ లో విరాట్ కోహ్లీకి 100 మిలియన్లకు పైగా ఫాలోవర్స్ ఉన్నారు. అలాంటప్పుడు ఆయన మన దేశానికి ప్రధానమంత్రి కావాలి కదా..కొంతమంది ఏదో ఆగ్రహంలో పెట్టిన కాక్రోచ్ జనతా పార్టీ.. ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఏకంగా బిజెపి పార్టీకి మించిన ఫాలోవర్స్ ను సంపాదించుకొని కలకలం రేపుతుంది. దీనిని చాలామంది జనరేషన్ జెడ్ తరంలో రగిలిన ఉద్యమం అని పిలుస్తున్నారు. ఇది సార్వత్రిక ఎన్నికల్లో పెను మార్పుకు నాంది పలుకుతుందని జోస్యం చెబుతున్నారు. సాధారణంగా ఇటువంటి సంచలన విషయాలు తెరపైకి వచ్చినప్పుడు.. కొంతమంది స్వయం ప్రకటిత మేధావులు రకరకాలు వ్యాఖ్యలు చేస్తూ ఉంటారు. ఇలాంటివారు కొద్ది రోజులు మీడియాలో హల్చల్ చేస్తారు. ఆ తర్వాత జనం మర్చిపోతారుమనదేశంలో ప్రజాస్వామ్యానికి ఒక విలువ ఉంది. దానికంటూ బలమైన నిర్మాణం ఉంది. అధికారంలో ఉన్న పార్టీ తప్పు చేస్తే.. ప్రతిపక్షంలో ఉన్న పార్టీకి అధికారాన్ని కట్టబెడతారు. ఒకవేళ రెండు పార్టీలు ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకోకపోతే.. మూడో పార్టీకి అధికారాన్ని దక్కేలా చేస్తారు. అంతేతప్ప సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ఆధారంగా అధికారాన్ని కట్టబెట్టరు.. తాత్కాలిక ఆవేశాలు వేరు.. దీర్ఘకాలిక ప్రణాళికలు వేరు. రెండు కూడా ఒకే విధంగా ఎప్పుడూ ఉండవు. ఇక కాక్రోచ్ జనతా పార్టీ విషయంలో పాకిస్తాన్ హస్తము ఉందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది.. ఎప్పుడైతే ఈ పార్టీకి ఇన్స్టాగ్రామ్ లో విపరీతమైన ఫాలోవర్స్ నమోదయ్యారో.. అప్పుడే కొంతమంది దీని వెనక ఏదో జరుగుతోందని అనుకున్నారు. దానికి తగ్గట్టుగానే పరిశోధన మొదలుపెట్టారు. చివరికి అసలు నిజాన్ని బయటపెట్టారు.కాక్రోచ్ జనతా పార్టీ ని అనుసరిస్తున్న ఫాలోవర్స్ లో పాకిస్తాన్ నుంచి 49 శాతం, అమెరికా నుంచి 14 శాతం, బంగ్లాదేశ్ నుంచి 14%, ఇండియా నుంచి తొమ్మిది శాతం, యూకే, ఆస్ట్రేలియా, సౌదీ అరేబియా, ఇతరులు మూడు శాతం, యూఏఈ నుంచి రెండు శాతం అనుసరిస్తున్నారు. దీని వెనక కుట్ర కోణం ఉందని.. అందువల్లే ఓవర్ నైట్ లో కాక్రోచ్ జనతా పార్టీకి ఈ స్థాయిలో ఫాలోవర్స్ ఉన్నారని సోషల్ మీడియాలో బిజెపి అనుకూల వ్యక్తులు వ్యాఖ్యానిస్తున్నారు.దేశంలో నిరుద్యోగ యువతను ఉద్దేశించి 'నిరుద్యోగ బొద్దింకలు' అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా తాజాగా 'ఎక్స్' వేదికగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) పుట్టికొచ్చింది. ఈ నెల 16న 'ఆప్' మాజీ రాజకీయ వ్యూహకర్త అభిజీత్ దిప్కే వ్యంగ్యపూరితంగా ఆ ఖాతాను ప్రారంభించారు. ఖాతా ప్రారంభమైన రెండు రోజు ల్లోనే, దేశవ్యాప్తంగా లక్షల మంది యువ త ఖాతాను ఫాలో అయ్యారు.ముఖ్యంగా ఖాతాకు 'జెన్‌జెడ్' మద్దతు అనూహ్యంగా పెరుగుతూ వస్తుంది. ఈ క్రమంలో నిఘావర్గాలు ఆ ఖాతాను తొలగించాయి. మై భీ కాక్రోచ్ (నేను కూడా బొద్దికనే) అనే నినాదంతో కాక్రోచ్ జనతా పార్టీ ఆన్‌లైన్‌లో సంచలనం సృష్టిస్తోంది. యువత ఎదుర్కొంటున్న సమస్యలను వ్యంగ్యంగా, హాస్యంగా ప్రస్తావిస్తూ ఈ పార్టీ లక్షలాది మందిని ఆకర్షిస్తోంది. కొద్దిరోజుల్లోనే ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ పేజీ ఏకంగా 12.7 మిలియన్ల పైగా ఫాలోవర్లను సంపాదించుకుని ఇంటర్నెట్ సెన్సేషన్‌గా మారింది. యూట్యూబ్ సెన్సేషన్, బీజేపీ విధానాలను విమర్శించే ధ్రువ్ రాఠీ కూడా తాను ఆ పార్టీలో చేరతానంటూ ప్రకటించారు.వార్తా సేవలుకాక్రోచ్ జనతా పార్టీని స్థాపించింది అభిజీత్ దీప్కే. దీంతో ఎవరీ అభిజీత్ దీప్కే అని నెటిజన్లు వెతుకుతున్నారు. అభిజీత్ మహారాష్ట్రంలోని ఛత్రపతి శంభాజీ నగర్ కు చెందిన వ్యక్తి. అతను పూణెలో జర్నలిజం చదివాడు. ఆ తరువాత ఇంట్లోనే పోస్ట్ గ్రాడ్యుయేషన్ కు ప్రిపేరయ్యాడు. బోస్టన్ యూనివర్శిటీలో పబ్లిక్ రిలేషన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ చేయడానికి అమెరికా వెళ్లాడు. 2020 నుంచి 2022 వరకు ఆమ్ ఆద్మీ పార్టీ సోషల్ మీడియా సిబ్బందిలో ఉద్యోగిగా పనిచేశాడు. 2020 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రచారం కోసం వైరల్ మీమ్ ఆధారిత కంటెంట్ ను రూపొందించడంలో కీలక భూమిక పోషించినట్లు తెలిసింది. కాక్రోచ్ జనతా పార్టీని ఏర్పాటు చేసి.. ఆ పార్టీ కోసం ఒక వెబ్ సైట్ తోపాటు ఇన్ స్టాగ్రామ్, ట్విటర్ వంటి సోషల్ మీడియా ఖాతాలను సైతం ఏర్పాటు చేశాడు. ఇందులో దీప్కే పెట్టిన మొదటి పోస్టు 'బయట ఉన్న 'బొద్దింకలు' అందరి కోసం ఒక కొత్త వేదికను ప్రారంభిస్తున్నాను. నిరుద్యోగులు, సోమరులు, నిరంతరం ఆన్‌లైన్‌లో ఉండేవారందరూ ఈ పార్టీలో చేరేందుకు అర్హులు' అని సదరు పోస్టులో పేర్కొన్నాడు'. అంతటితో ఆగలేదు.. అదే రోజు పార్టీ వెబ్‌సైట్‌ను ప్రారంభించాడు.ఈ జెన్–జెడ్ ఉద్యమం నేపాల్ లేదంటే బంగ్లాదేశ్‌లో జరిగినట్లుగా మారుతుందా అని చాలా మంది పాత్రికేయులు నన్ను అడుగుతున్నారు. నేను ఈ విషయాన్ని చాలా స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. అటువంటి పోలికలు చేస్తూ భారతదేశంలోని జెన్–జెడ్‌ను అవమానించవద్దు. వారిని తక్కువ అంచనా వేయవద్దు. చాలా మంది అనుకున్నదానికంటే ఈ దేశ యువత చాలా పరిణతి, అవగాహన, రాజకీయ చైతన్యం కలిగి ఉన్నారు. వారు తమ రాజ్యాంగ హక్కులను అర్థం చేసుకున్నారు. శాంతియుత, ప్రజాస్వామ్య మార్గాల ద్వారా తమ అసమ్మతిని వ్యక్తం చేస్తారు. దయచేసి, వారిని కించపరచవద్దు. ఈ యువతలో చాలా మంది ప్రస్తుతం ప్రభుత్వాన్ని నడుపుతున్న వారి కంటే చాలా ఎక్కువ విద్యావంతులు, విషయ పరిజ్ఞానం కలవారు ఉన్నారంటూ అభిజీత్ దీప్కే పేర్కొన్నాడు. మహిళలకు రాజకీయాల్లో, క్యాబినెట్‌లో 50 శాతం ప్రాతినిధ్యం కల్పించాలి. పార్టీలు మారే (ఫిరాయించే) ప్రజాప్రతినిధులపై 20 ఏళ్ల పాటు పోటీ చేయడానికి వీలు లేకుండా నిషేధం విధించాలి. మెయిన్‌స్ట్రీమ్ మీడియా యాంకర్ల బ్యాంక్ ఖాతాలను, వారి వెనుక ఉన్న కార్పొరేట్ శక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి.ఎన్నికల ముందు ఓటర్ల జాబితా నుండి అర్హులైన ఓటర్లను తొలగిస్తే.. అందుకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ముఖ్యంగా పరీక్షల్లో జరిగే మోసాలు, పేపర్ లీకేజీలపై గట్టిగా గళం విప్పాలి.. కఠిన చర్యలు తీసుకోవాలి.ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనంగా మారిన ఈ 'కాక్‌రోచ్ జనతా పార్టీ' రానున్న భవిష్యత్తులో నిజమైన రాజకీయ పార్టీగా అవతరిస్తుందని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. అయితే ఏది ఎలా ఉన్నా.. ప్రస్తుతం యువతరం తమ నిరసనను డిజిటల్ రూపంలో వ్యక్తం చేయడానికి ఈ కాక్‌రోచ్ జనతా పార్టీ ఒక సరికొత్త వేదికగా నిలిచింది. త్వరలోనే ఈ పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, విధివిధానాలపై ఒక ఆన్‌లైన్ జెన్ జీ సదస్సు నిర్వహించనున్నట్లు వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ప్రకటించారు.

# కాలుష్యంపై సమితి పోరు



వాతావరణ స్థితిగతులు మారి, పెను ముప్పు ముంచుకొస్తున్నా చాలా దేశాలు కళ్లు మూసుకున్నాయని గురువారం వాతావరణంపై జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం తేటతెల్లం చేసింది. నిరుడు జూలైలో అంతర్జాతీయ న్యాయస్థానం(ఐసీజే) వాతావరణంపై వెలువరించిన తీర్పును సమర్థిస్తూ చేసిన తీర్మానానికి 144 దేశాలు అనుకూలంగా ఓటేశాయి. కానీ శిలాజ ఇంధనాలతో, తప్పుడు అభివృద్ధి నమూనాలతో కాలుష్యానికి కారణమవుతున్న అమెరికా, ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలు ఆ తీర్మానాన్ని వ్యతిరేకించాయి. మన దేశంతోపాటు 28 దేశాలు ఓటింగ్‌కు గైర్హాజరయ్యాయి. 2015 నాటి పారిస్ ఒడంబడిక వివిధ దేశాలు ఏమేరకు ఉద్గారాలు తగ్గించుకోవాలో నిర్దేశించినా అదంతా స్వచ్ఛందంగా అమలు చేసేది మాత్రమే. కానీ తాజా తీర్మానంతో ఆ అమలు చట్టపరమైన విధిగా మారింది. అయితే దాన్ని నిర్వర్తించమని ఒత్తిడి తెచ్చేవారెవరు? వాతావరణ మార్పులకు దారితీసే విధానాలను అవలంబించటం చట్టవిరుద్ధమనీ, అంతర్జాతీయ చట్టాల ప్రకారం ఉద్గారాలను తగ్గించి, తన పౌరులకూ, ఇరుగు పొరుగు దేశాలకూ ముప్పు ఏర్పడకుండా చూడాల్సిన కనీస బాధ్యత ప్రతి దేశానికీ ఉంటుందనీ ఐసీజే తన తీర్పులో చెప్పింది. లాభార్జనపై మాత్రమే దృష్టి పెట్టే దేశాలవల్ల ప్రజల జీవించే హక్కు, ఆరోగ్యం, ఆహారం, ఇతరేతర జీవనప్రమాణాలు దెబ్బతింటున్నాయని గుర్తుచేసింది. దురదృష్టమేమంటే ఐసీజే తీర్పుల్ని పాటించితీరాలన్న నియమం లేదు. అవి కేవలం నైతికబాధ్యతను మాత్రమే గుర్తుచేస్తాయి. ఆయా దేశాల ప్రజలు తమ ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలి తప్ప ఇతరత్రా మార్గాల్లో చర్యలకు అవకాశం లేదు. ఐక్యరాజ్యసమితి తీర్మానాలకూ ఇదే వర్తిస్తుంది. ఏడాది కాలవ్యవధిలో పాకిస్తాన్, కాంగో, ఆస్ట్రియా, మధ్య యూరోప్ దేశాల్లో భారీ వరదలు సంభవించాయి. గత రెండు దశాబ్దాల్లో ఎన్నడూ ఈ స్థాయి వరదలు రాలేదని చెబుతున్నారు. అమెరికాలో కూడా మధ్య, దక్షిణ రాష్ట్రాలు రికార్డు స్థాయిలో టార్నెడోలు చవిచూశాయి. వేలాది ఇళ్లు నేలమట్టంకాగా, జనం బిక్కుబిక్కుమంటూ గడిపారు. పసిఫిక్ ద్వీపకల్ప దేశాలది తీరని వ్యథ. ముఖ్యంగా వనౌటు, తువాలు దేశాలకు ప్రకృతి వైపరీత్యాల సంగతలావుంచి అసలు తమ భూభాగమే కనుమరుగైపోతుందన్న భయం పట్టుకుంది. ఇప్పటికే అక్కడి భూగర్భ జలాలు ఉప్పగా మారి, తాగునీరు లభ్యత పడిపోయింది. వ్యవసాయం సాగక జనం వలసపోతున్నారు. ఇవన్నీ చాలవన్నట్టు ఇప్పుడు పసిఫిక్ మహాసముద్రంలో వేగంగా బలపడుతున్న సూపర్ ఎల్‌నినో అన్ని దేశాలనూ వణికిస్తోంది. ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయనీ, కరువుకాటకాలు, పెను వర్షాలు, వరదలు జనావాసాలను ముంచెత్తనున్నాయనీ వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. భూగోళానికి ఉత్తర భాగంలో ఉండటంవల్ల నార్వే, ఫిన్లాండ్, స్వీడన్‌వంటి స్కాండినేవియన్ దేశాలకు వేడి బెడద పెద్దగా ఉండదు. వీటికి ప్రామాణికమైన విపత్తు నిర్వహణ వ్యవస్థలుండటంవల్ల వాతావరణ మార్పుల్ని తట్టుకోగలుగుతున్నాయి. స్విట్జర్లాండ్, డెన్మార్క్, సింగపూర్, న్యూజిలాండ్, ఆస్ట్రేలి యాలు సైతం వాటివాటి భౌగోళిక స్థానాలవల్లా, పకడ్బందీ చర్యలవల్లా సురక్షితమే. కానీ భూతాపోన్నతి పెరిగి, ప్రకృతి వైపరీత్యాలు చుట్టుముట్టి, మెజారిటీ దేశాలు సంక్షోభంలో పడి ఆహారగొలుసు దెబ్బతింటే అందరికీ ప్రమాదమే.
అందుకే సమస్య అందరిదీ. అయితే సమితి తీర్మానం అన్ని దేశాల వాదనలనూ పరిగణనలోకి తీసుకోవాల్సింది. శతాబ్దాలుగా పారిశ్రామికీకరణతో వాతావరణాన్ని దెబ్బతీస్తూ, ఇప్పటికీ ఎలాంటి బాధ్యతకూ సిద్ధపడని అభివృద్ధి చెందిన దేశాలనూ... హరిత ఇంధన వ్యవస్థల కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న వర్ధమాన దేశాలనూ ఒకేగాటన కట్టడం, ఉద్గారాల తగ్గింపునకు అవసరమైన సాంకేతికతలను చవగ్గా అందించేందుకు సంసిద్ధంకాని దేశాలను పల్లెత్తు మాట అనకపోవడం తీర్మానం లోపం. అందుకే మన దేశమూ, మరికొన్ని దేశాలూ ఓటింగ్‌కు గైర్హాజరయ్యాయి. మొత్తానికి పాశ్చాత్య దేశాల్లో సైతం వాతావరణ మార్పులపై గుబులు మొదలైందని తీర్మానంపై జరిగిన ఓటింగ్ నిరూపించింది. ఎలా చూసినా ఇది మంచి పరిణామం అని చెప్పాలి.

# పెన్షనర్లపై వివక్షా? సాంకేతిక లోపమా?



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సంక్షేమం కోసం ప్ర తిష్ఠాత్మకంగా తీసుకురానున్న కొత్త 'ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్' డిజిటల్ హెల్త్ కార్డ్ స్కీమ్ రూపకల్పనలో దొర్లిన కొన్నిప్రాథమిక లోపాలు ఒక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తున్నాయి. ముఖ్యంగా, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) పరిధిలోకి వచ్చి, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పరిస్థితి ఈ కొత్త స్కీమ్‌లో దిక్కుతోచని విధంగా ఉన్నది. కొన్నేండ్లపాటు సేవలు అందించి, శేషజీవితాన్ని ప్రశాంతంగా గడపాల్సిన రిటైర్డ్ ఉద్యోగులు, ప్రభుత్వం ప్రతిపాదించిన సాంకేతిక, విధానపరమైన నిబంధనల వల్ల వైద్య హక్కును కోల్పోయే ప్రమాదంలో పడ్డారు. ఈ అంశాన్ని ఒకసారి నిశితంగా పరిశీలిస్తే ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం, సాఫ్ట్‌వేర్ లోపాలు, ఒక వర్గం పట్ల చూపుతున్న వివక్ష స్పష్టమవుతున్నాయి. ఈ పథకంలో రిటైర్డ్ ఉద్యోగులకు జరుగుతున్న ప్రధాన నష్టాన్ని విశ్లేషిస్తే..అత్యంత కీలకమైనది గుర్తింపు సమస్య. ఓల్డ్ పెన్షన్ స్కీమ్ కింద పదవీ విరమణ చేసిన వారికి ప్రభుత్వ ట్రెజరీ ద్వారా పెన్షన్ పేమెంట్ ఆర్డర్ నంబర్ కేటాయిస్తారు. ప్రభుత్వం కొత్త డిజిటల్ హెల్త్ కార్డుల నమోదు కోసం రూపొందించిన ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్ పూర్తిగా ఈ పీపీవో నంబర్ ఆధారంగానే పనిచేస్తుంది. కానీ, సీపీఎస్ ఉద్యోగులకు ప్రభుత్వ అధికారిక పీపీవో నంబర్ ఉండదు. వారికి కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పీఎఫ్ఆర్‌డీఏ ద్వారా శాశ్వత పదవీ విరమణ ఖాతా సంఖ్య మాత్రమే ఉంటుంది. ప్రభుత్వం ఈ ప్రాన్ ఐడీని గుర్తించే విధంగా సాఫ్ట్‌వేర్‌లో ఎలాంటి మార్పులు చేయకపోవటం వల్ల, రిటైర్డ్ ఉద్యోగులు పెన్షనర్లుగా వివరాలను నమోదు చేసుకోవటానికి అర్హత లేనట్లుగా పోర్టల్ తిరస్కరిస్తున్నది. దశాబ్దాలపాటు ప్రభుత్వంలో భాగమైన ఉద్యోగులను కేవలం ఒక సాఫ్ట్‌వేర్ కోడింగ్ లోపం కారణంగా పథకానికి దూరం పెట్టటం అనేది ప్రభుత్వ పరిపాలనా లోపానికి అద్దం పడుతున్నది. మరో ప్రధాన సమస్య ఆర్థికపరమైనది. పాత పెన్షన్ విధానంలోని వారికి ప్రతి నెల వచ్చే పెన్షన్ నుంచి హెల్త్ కార్డ్ చందాను ప్రభుత్వం నేరుగా మినహాయించుకుంటున్నది. కానీ సీపీఎస్ రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి నేరుగా పెన్షన్ రాదు. రిటైరైనప్పుడు వారి ఖాతాలో ఉన్న సొమ్ములో అరవై శాతం విత్‌డ్రా చేసుకుని, మిగిలిన నలభై శాతాన్ని ఎల్ఐసీ లేదా ఇతర ఇన్సూరెన్స్ కంపెనీల్లో డిపాజిట్ చేయటం ద్వారా నెలవారీ యాన్యుటీ (పెన్షన్) పొందుతారు. దీనివల్ల వారి నుంచి చందా ఎలా వసూలు చేయాలనే దానిపై ప్రభుత్వం వద్ద ఎటువంటి నిర్దిష్ట ప్రణాళిక లేదు. ప్రభుత్వం తీసుకొచ్చే హెల్త్ కార్డ్ స్కీమ్ వారికి ఒక సంజీవనిలా మారాల్సిందిపోయి, సాంకేతిక కారణాల వల్ల మానసిక వేదనకు గురిచేస్తున్నది. గతంలో ఉన్న ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌లో కూడా ఇలాంటి లోపాల వల్లే సీపీఎస్ రిటైర్డ్ ఉద్యోగులు కార్డులు పొందలేకపోయారు. ఇప్పుడు సరికొత్తగా తెస్తున్న 'హెల్త్‌కేర్ ట్రస్ట్'లో కూడా పాత తప్పులనే పునరావృతం చేయటం అధికారుల అలసత్వాన్ని సూచిస్తున్నది. ఈ తీవ్రమైన సమస్యను పరిష్కరించి, రిటైర్డ్ సీపీఎస్ ఉద్యోగులకు పూర్తి న్యాయం చేయటానికి ప్రభుత్వం తక్షణమే కొన్ని ఆచరణాత్మక మార్గదర్శకాలు, పరిష్కార మార్గాలను అమలు చేయాలి. ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌లో కేవలం పీపీవో నంబర్ మాత్రమే కాకుండా, సీపీఎస్ ఉద్యోగుల పాన్ నంబర్ లేదా వారు రిటైరైనప్పుడు ట్రెజరీ జారీ చేసే ఎంప్లాయి ఐడీని ఎంటర్ చేయటానికి వీలుగా సాఫ్ట్‌వేర్‌లో తక్షణమే మార్పులు చేయాలి. దీనివల్ల వారు కూడా ఇతర పెన్షనర్ల మాదిరిగా సులభంగా డిజిటల్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అదేవిధంగా సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించే వరకు నెలవారీ చందా వసూళ్ల కోసం ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలి. సీపీఎస్ రిటైర్డ్ ఉద్యోగుల యాన్యుటీ పెన్షన్ వచ్చే బ్యాంక్ ఖాతాల నుంచి నేరుగా హెల్త్ ట్రస్ట్‌కు చందా జమయ్యేలా ఈసీఎస్ లేదా ఆటోడెబిట్ సౌకర్యం కల్పించవచ్చు. లేదా ఏటా ఒకేసారి నిర్ణీత హెల్త్ స్కీమ్ చందాను ఆన్‌లైన్ చలాన్ ద్వారా ప్రభుత్వ ఖాతాలో లేదా హెల్త్‌కేర్ ట్రస్ట్ ఖాతాలో స్వయంగా చెల్లించే వెసులుబాటు కల్పించాలి. దీనివల్ల ప్రభుత్వానికి రావాల్సిన కాంట్రిబ్యూషన్ సక్రమంగా అందటమే కాకుండా ఉద్యోగులకు కూడా వైద్యపరమైన భద్రత లభిస్తుంది. భవిష్యత్తులో విడుదల చేయబోయే హెల్త్‌కేర్ ట్రస్ట్ మార్గదర్శకాల్లో 'పెన్షనర్లు' అనే పదానికి స్పష్టమైన నిర్వచనం ఇస్తూ, అందులో ఓపీఎస్, సీపీఎస్ రిటైర్డ్ ఉద్యోగులు ఇద్దరూ భాగమేనని స్పష్టంగా పొందుపరచాలి. దీనివల్ల క్షేత్రస్థాయిలో అధికారుల మధ్య లేదా ఆసుపత్రుల యాజమాన్యాల వద్ద ఎలాంటి గందరగోళానికి తావుండదు. వ్యవస్థలో వచ్చే మార్పులు లేదా పెన్షన్ విధానాలు ఉద్యోగుల ప్రాథమిక హక్కు అయిన 'ఆరోగ్య హక్కు'ను కాలరాసే విధంగా ఉండకూడదు. ముఖ్యమంత్రి, ఆర్థిక, ఆరోగ్య శాఖల ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఉద్యోగ సంఘాల డిమాండ్లను సానుకూలంగా పరిశీలించాలి. వెంటనే సాంకేతిక లోపాలను సరిదిద్ది, రిటైర్డ్ సీపీఎస్ ఉద్యోగులను కూడా 'ఎంప్లాయిస్ హెల్త్‌కేర్ ట్రస్ట్'లో భాగస్వాములను చేయాలి.

# సంక్షోభంలోకి నెట్టి ఉచిత సలహాలా!

డబుల్ ఇంజిన్ సర్కార్ పాలిస్తున్న రాష్ట్రాల్లో పాలన అద్భుతం అంటూ ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్రమోదీ ఊదరగొట్టారు. కేంద్రంలో అన్ని రంగాల్లో పరుగులు పెడుతూ ఆర్థిక వ్యవస్థ స్వర్ణయుగంలో నడుస్తున్నదని, తొందర్లోనే ప్రపంచ ఆర్థిక అగ్రగామి దేశంగా భారత్ ఎదుగుతుందని కొందరు మేధావులు విశ్లేషణలతో చెప్పుకొచ్చారు. ఎన్నికల మాయలో పడిన ప్రజలు ఓట్లను వేసి గెలిపిస్తే వారం తిరగకముందే.. మోదీ అసలు సంగతి బయటపెట్టారు. దేశం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నదని, ప్రజలు పొదుపు సూత్రాలు పాటిస్తూ దేశభక్తిని చాటుకోవాలంటూ సలహాలు ఇస్తున్నారు. 12 ఏండ్ల తన పాలనతో దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిన మోదీ.. సమస్యకు పరిష్కారం చెప్పకుండా, ప్రజలకు నీతి వచనాలు బోధించడం విడ్డూరం. ప్రధానిగా నరేంద్రమోదీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థపై, ప్రజల జీవన విధానంపై సరైన ప్రణాళికలు నిర్మించకపోవడంతో.. దేశం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నది. అరకొర పథకాలను కూడా సమగ్రంగా అమలు చేయకపోవడం ఇందుకు తోడయింది. నిజంగానే మోదీకి దేశభక్తి ఉంటే భారత ఆర్థిక, వ్యవసాయ, అనుబంధ రంగాలను, దేశీయ ఉత్పత్తులను, చిన్న వ్యాపారస్తులను చిన్నాభిన్నం చేసే అమెరికా ట్రేడ్‌డీల్ చేసుకునే వారే కాదు. అప్పుడేమో విదేశీ ఒప్పందంపై హడావుడి చేసి, ఇప్పుడు విదేశీ వస్తువుల పట్ల వ్యతిరేకత, స్వదేశీ వస్తువుల వాడకంపై సూక్తులు చెప్పడం ఏంటో! మోదీ తెలంగాణకు వచ్చి ఇక్కడి ప్రజలపై వరాల జల్లులు కురిపిస్తారని బీజేపీ శ్రేణులు ప్రచారం చేశాయి. కానీ దేశం ఆర్థిక సంక్షోభంతో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నదని వాపో యి, ప్రజలకు షాక్ ఇచ్చారు. మోదీ చేసిన తొమ్మిది సూచనలపై సామాన్య ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించాలని, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు చేయాలని, బంగారం కొనవద్దని, విదేశీ టూర్లు, డెస్టినేషన్ వెడ్డింగ్‌లపై మోజులు వదిలిపెట్టాలని, మధ్యతరగతి వర్గాలు విదేశీ వస్తువుల పట్ల ఆసక్తిని వదులుకోవాలని, సొంత వాహనాలు వదిలి మెట్రో, బస్సుల్లో తిరగాలని, వంట నూనెలు, ఎరువుల వాడకాన్ని తగ్గించాలని, వర్క్ ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ మీటింగ్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాలనేది మోదీ సలహాలు. దేశభక్తి పేరుతో భౌతిక, అభౌతిక అంశాలను జోడించడం గాల్లో దీపం పెట్టి ఆరిపోకుండా ప్రార్థన చేయడం లాంటిదే. దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిన మోదీ పాలనలో రాజకీయ నేతలు, ధనవంతులు, బడా కార్పొరేట్ కంపెనీల యజమానులకు మోదీ సూచనలు ఎందుకు చేయడంలేదు? ప్రభుత్వ ప్రాజెక్టుల్లో అవినీతి పర్సంటేజ్‌లు తీసుకోకపోవడం, రాజకీయ నేతలు పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించి, ఎలక్ట్రిక్ వాహనాలు వాడటం, ఎన్నికల సమావేశాలు, బహిరంగ సభల పేరుతో దుబారా చేయకపోవటం, ప్రధాని, కేంద్రమంత్రులు, ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు విదేశీ పర్యటనలు నిలిపివేయడం వంటి చర్యలు ఎందుకు తీసుకోవద్దు? ప్రజల సొమ్ముతో విలాసవంతమైన సౌకర్యాలు అనుభవించకుండా వారి నెలవారి ఖర్చులను రాజకీయ నాయకులు తగ్గించుకోవాలి. పూర్తిగా వదులుకోవాలి. పాలకులు కూడా ప్రజారవాణా వ్యవస్థను వాడుకోవాలి. ఇవన్నీ ముందు రాజకీయ నాయకులు, బడా పారిశ్రామికవేత్తలు పాటించేలా మోదీ చర్యలు తీసుకోవచ్చు కదా! బంగారం కొనుగోలు చేయొద్దంటూ చెప్తున్న మోదీ.. బంగారం, వెండి దిగుమతి సుంకం, సెస్సులను ఏకంగా 6 నుంచి 15% పెంచితే బంగారాన్ని కొనకుండా ఉంటారా? ఆర్థిక శాస్త్రంలో సాధారణంగా ఏదైనా వస్తువు ధర పెరిగితే దాని డిమాండ్ తగ్గుతుంది. కానీ దానికి విరుద్ధంగా గిఫెన్ వైపరీత్యంలో విలువైన వస్తువుల ధర ఎంత పెరిగితే అంత డిమాండ్ పెరుగుతుంది. అది బంగారం, వెండి, మద్యం, పెట్రోల్, డీజిల్, ఇతర విలువైన విలాస వస్తువుల విషయంలో వాటి డిమాండ్ ఎప్పుడూ తగ్గదు. ఇది కాదనలేని అర్థశాస్త్ర సూత్రం. దీన్ని మోదీ ప్రభుత్వం గ్రహించే ప్రజల సొమ్మును ముక్కు పిండి వసూలు చేయాలని ఆ వస్తువుల ధరలు పెంచింది.

# అక్రమ దందాలకు ఆద్యుడు దాసరి

## రైతులను లుచ్చాగాళ్ళు అంటావా..
## బేషరుతుగా రైతులకు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి. క్షమాపణ చెప్పాలి ..
## లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయి..
## మీడియా సమావేశంలో పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు..




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి**

పెద్దపల్లి నియోజకవర్గంలో అక్రమ దందాలకు కేరఫ్ అడ్రెస్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డినే నని పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. శుక్రవారం ఆర్కే గార్డెన్స్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..

అబద్ధాలు, అవాస్తవాలతో నిన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రెస్ మీట్ లో మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖశీడిస్తున్నామని అన్నారు. మిల్లర్స్ తో కుమ్మక్కై తరుగు పేరుతో ధాన్యం కటింగ్ చేసి రైతులను దోచుకున్నది దాసరి మనోహర్ రెడ్డి. ఇసుక కాంట్రాక్టర్ దగ్గర డబ్బులు తీసుకొని అక్రమ దందాకు తెర లేపింది దాసరి మనోహర్ రెడ్డి. ఉచితంగా ఇచ్చే మట్టిని అక్రమ మట్టి వ్యాపారులతో కుమ్మక్కై మట్టి దందాకు తెరలేపింది నువ్వు కాదా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అని ప్రశ్నించారు. 10 సంవత్సరాల పాలనలో పెద్దపల్లి సహజ వనరులు దోచుకున్న ఘనత ఆయనకే దక్కుతుంది ఇలా అక్రమాలకు కేరఫ్ అడ్రెస్ అయ్యిన మాజీ ఎమ్మెల్యే నోటికి ఎంత వస్తే అంతా మాట్లాడితే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పన్నపేటలో రైతులు నిన్ను చెప్పులు లేకుండా పరిగెత్తించింది వాస్తవం కాదా అని అదే విషయం మా విజ్ఞన్న అంటే నిన్న ప్రెస్ మీట్లో రైతులను పట్టుకొని లుచ్చాగాళ్ళు అంటావా. నీకు రైతులంటే అంతా చులకన అని రైతులకు బేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే అగగడుగున రైతులు నిన్న అడ్డుకుంటారని హెచ్చరించారు. గత పదేళ్ల కాలంలో నియోజకవర్గాన్ని అన్ని విధాలా విధ్వంసం చేసి, వనరులను కొల్లగొట్టిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి ప్రస్తుత ఎమ్మెల్యే విజయరమణ రావు అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ పార్టీ పుట్టుకతోనే అబద్ధాల పార్టీ అని, ఓటమి భయంతో రెండున్నరేళ్లు కుంభకర్ణ నిద్ర పోయిన మాజీ ఎమ్మెల్యే ఇప్పుడు ప్రజల్లో ఉనికి చాటుకోవడానికి కల్లిబొల్లి కబుర్లు చెబుతూ ప్రెస్ మీట్లు పెట్టడం హేయమైన చర్య అని మండిపడ్డారు. గత పదేళ్ల దాసరి పాలనలో జరిగిన అవినీతిని తాము ఆధారాలతో నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేస్తూ, గ్రామ గ్రామాన గుడుల్లో ప్రమాణం చేయడం కాదని, ధైర్యముంటే పెద్దపల్లి నడిబొడ్డున ఉన్న ముత్యాల పోచమ్మ ఆలయం వద్దకు వచ్చి ప్రమాణం చేయాలని బహిరంగ సవాల్ విసిరారు. మాజీ ఎమ్మెల్యే చేసిన వనరుల దోపిడీని తాము పేపర్ రూపంలో నిరూపిస్తామని, ఒకవేళ నిరూపించకపోతే కాంగ్రెస్ శ్రేణులమంతా ముక్కు భూమికి రాసి క్షమాపణ చెబుతామని, దీనికి ఏ తేదీన వస్తావో తేల్చుకోవాలని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో సాగిన అక్రమాలను ఎండగడుతూ, ఆనాడు నియోజకవర్గంలో ఇసుక కావాలన్నా రూ. 3,000 నుండి రూ. 4,000 వసూలు చేసి పేదలను ఇబ్బంది పెట్టారని, లారీలతో హైదరాబాద్‌కు అక్రమంగా తరలించి దొరికిపోయిన చరిత్ర మాజీ ఎమ్మెల్యేదని ఆరోపించారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం పేదలకు ఉచితంగా ఇసుక, మట్టి సరఫరా అవుతుంటే చూసి ఓర్వలేకనే ఈ విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. అలాగే గత హయాంలో సుల్తానాబాద్ నుండి పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయాలతో పాటు కనీసం పోస్ట్‌మార్టం గది లేకుండా తరలించేశారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు చొరవతో మళ్లీ పోస్ట్‌మార్టం గదిని నిర్మించి, రెవెన్యూ కార్యాలయంలో ఆధార్ సెంటర్‌ను అందుబాటులోకి తెచ్చామని గుర్తుచేశారు. నియోజకవర్గంలో కేవలం 30 శాతం కొనుగోళ్లు జరిగాయన్న ప్రతిపక్షాల విమర్శలను కొట్టిపారేస్తూ, ఇప్పటికే కొనుగోలు కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ధాన్యం సేకరణ జరిగిందని, కాంగ్రెస్ శ్రేణులు నిరంతరం కల్లాల వద్ద ఉండి రైతులకు అండగా నిలిచారని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న విజయరమణ రావు నాయకత్వంలో పెద్దపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగుతుందని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు నూగిళ్ళ మల్లయ్య , బిరుదు రాధాకృష్ణ, బిరుదు కృష్ణ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు కూర మల్లారెడ్డి, మినుపాల ప్రకాష్ రావు, మాజీ ఎంపిపి గొపగాని సారయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు సామా రాజేశ్వర్ రెడ్డి, గంజానవేణి సదయ్య, రామిడి తిరుపతి రెడ్డి, గాజుల రాయమల్లు, దుగ్యాల సంతోష్ రావు, శ్రీగిరి శ్రీనివాస్, ధాన్యకు దామోదర్ రావు, చిలుక సతీష్, మంతని నర్సింగ్, అరుకూరి సంతోష్, అర్షణపల్లి వెంకటేష్ రావు, ఆలా సుమన్ రెడ్డి, రెడ్డి రజని కాంత్,ముడుసు సమ్మిరెడ్డి, జడల రాజు, పూదరి మహేందర్,దొడ్డుపల్లి జగదీష్,పురెళ్ల సుధాకర్, అన్నీడి భాస్కర్ రెడ్డి, పాగల శ్రీకాంత్, సుధామల్ల ఆమరీష్,మోలుగురి కామల్, ఎండి.నదీమ్, ఆదిల్ ఖాన్ యపా, సూత్రం పరమేష్, పన్నాల రాములు నర్ల కుమార్, వంశీ రావు, అమ్మరిశెట్టి రాకేష్, ఈర్ల శకర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.**
**మే 21న ఒక్కరోజే 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు.....**
**21.05.2026 నాటికి జిల్లాలో 2.67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు.**
**సీఎంఆర్ బియ్యం సరఫరాలో రాష్ట్రంలో అగ్రస్థానంలో పెద్దపల్లి.**
**పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, మే-22:**

జిల్లాలో రబీ 2025-26 సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని, మే 21న ఒక్కరోజే 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 1,77,915 ఎకరాల్లో వరి సాగు చేయగా, అందులో దొడ్డు రకం 1,65,461 ఎకరాలు, సన్న రకం 12,454 ఎకరాలు ఉన్నాయని తెలిపారు. మొత్తం 4,06,174 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 311 ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ద్వారా కొనుగోళ్లు నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు 3,32,500 మెట్రిక్ టన్నుల ధాన్యం కేంద్రాలకు చేరుకోగా, అందులో 2,67,929 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తయిందన్నారు. ఇందులో దొడ్డు రకం 2,67,075 మెట్రిక్ టన్నులు, సన్న రకం 854 మెట్రిక్ టన్నులు ఉన్నాయని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా రైస్ మిల్లులకు తరలిస్తున్నామని, ఇప్పటివరకు 2,65,824 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు తరలించగా, కేంద్రాల్లో కేవలం 2,105 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే నిల్వలో ఉందన్నారు. జిల్లాలో మొత్తం 30,690 మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయగా, కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) ప్రకారం ధాన్యం విలువ రూ.634.82 కోట్లుగా నమోదైందన్నారు. ఓపీఎంఎస్ డేటా నమోదు ప్రక్రియలో భాగంగా 29,411 మంది రైతులకు సంబంధించిన 2,34,318.320 మెట్రిక్ టన్నుల ధాన్యం వివరాలు నమోదు చేయబడగా, ఇది మొత్తం కొనుగోళ్లలో 87 శాతంగా ఉందన్నారు. అలాగే 27,762 మంది రైతులకు సంబంధించిన 2,22,408.560 మెట్రిక్ టన్నుల ధాన్యానికి మిల్లర్ల అంగీకారం నమోదై, దీని విలువ రూ.527.24 కోట్లుగా ఉందన్నారు. ఇప్పటివరకు 26,493 మంది రైతులకు సంబంధించిన 2,13,439.360 మెట్రిక్ టన్నుల ధాన్యానికి రూ.505.70 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయగా, రూ.129.12 కోట్ల చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ధాన్యం తరలింపునకు 580 ట్రక్కులను ఏర్పాటు చేయడంతో పాటు, ఆర్టీఏ అధికారుల సహకారంతో ట్రాక్టర్లను కూడా వినియోగిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 124 రైస్ మిల్లులు ఓపీఎంఎస్‌లో ట్యాగ్ చేయబడ్డాయని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇప్పటివరకు 88,02,000 గన్నీ బ్యాగులు పంపిణీ చేయగా, గోదాముల్లో అదనంగా 4 లక్షల గన్నీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మే 21న ఒక్కరోజులోనే 15,005 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాలో రైతుల నుండి భారీ స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. 2024-25 ఖరీఫ్ సీజన్‌లో 2,97,379 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ.689.78 కోట్ల విలువతో కొనుగోలు చేయగా, రైతులకు రూ.114.72 కోట్ల బోనస్ చెల్లించినట్లు పేర్కొన్నారు. అలాగే 2024-25 రబీ సీజన్‌లో 4,01,118 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ.925 కోట్ల విలువతో కొనుగోలు చేసినట్లు తెలిపారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో 3,54,174 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ.845.89 కోట్ల విలువతో కొనుగోలు చేసి, రైతులకు రూ.155.23 కోట్ల బోనస్ చెల్లించినట్లు వెల్లడించారు. సీఎంఆర్ బియ్యం సరఫరాలో కూడా పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు. 2024-25 ఖరీఫ్ సీజన్‌లో 1,99,592.652 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం సరఫరా చేసి 100 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. అలాగే 2024-25 రబీ సీజన్‌లో 2,97,915.128 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం సరఫరా చేసి 94 శాతం ప్రగతి సాధించినట్లు పేర్కొన్నారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో 1,12,923.616 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం సరఫరా చేసి 38 శాతం, 2025-26 రబీ సీజన్‌లో 3,179.667 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం సరఫరా చేసి 2 శాతం ప్రగతి నమోదైనట్లు తెలిపారు.

## కుట్టు మిషన్ కేంద్రం ప్రారంభం



**అగ్నిధార న్యూస్ కమన్పూర్**

వకిల్‌పల్లి రిమిడియేషన్ ప్లాన్‌లో భాగంగా, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆర్.జి-2 ఏరియా వారి ఆధ్వర్యంలో పెంచికల్‌పేట్ గ్రామంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ తో పాటు ఆర్.జి-2ఎస్.ఓ. టు జి.ఎం రాముడు, ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కుట్టు శిక్షణ ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి కుటుంబ అభివృద్ధికి తోడ్పడగలరని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.జి-2 ఇన్విరాలమెంట్ వేణు , పర్సనల్ డిపార్ట్మెంట్ వేణు గోపాల్ నాయకులు సంసాన్ , ఉప సర్పంచ్ చొప్పరి శేఖర్, వార్డు సభ్యులు పోలవెన రాజు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ యూత్ సేవలు మరువరానివి

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్**

చత్రపతి శివాజీ యూత్ సేవలు మరువరానివని కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం రోజున కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్-రంగు శ్యామల పెళ్లిరోజు సందర్భంగా నిత్య అంబలి కేంద్రంలో అంబలేని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు మల్యాల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిత్య అంబలి పంపిణి చెయ్యడం జరుగుతుంది ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఉపసర్పంచ్ రఫీక్ సోహెల్, మాజీ పాక్స్ చెర్మన్ సుతారి రాజేందర్, మాజీ మాపీటీసీ షేవ్వ శంకరయ్య, మల్యాల మహేష్ గౌడ్, సయ్యద్ ఇక్బాల్, యూసఫ్ లల్లూ, కుక్క రవీందర్, వెంగళి రాజయ్య, ఛత్రపతి శివాజీ యువసేన యువసేన వ్యవస్థాపకులు జంగపెల్లి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు జంగపెల్లి సతీష్,జంగపెల్లి రవి. తదితరులు పాల్గొనడం జరిగింది

## నాగారం పాఠశాల లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

**అగ్నిధార న్యూస్ కమన్పూర్**

కమాన్ పూర్ మండలం నాగారం పాఠశాల లో 2000 సంవత్సరం లో 7వ తరగతి చదివిన విద్యార్థులు 26 సంవత్సరాల తరువాత కలుసుకొని వారి గత జ్ఞాపకాలు నెమరు వేసుకొని సంతోషంగా గడిపారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడి వారు చదువుకున్న పాఠశాల లో కలుసుకోవడం చాలా సంతోషం కల్గించినట్లు తెలిపారు. విద్యార్థులు వారికి చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు. అప్పటి ఉపాధ్యాయులు శ్రీపేరాంబహుదూర్ రంగనాథ్, కానుగంటి శ్రీనివాస్, ముడుతనపల్లి శ్రీనివాస్, ఆవుల రాజయ్య, బండి శంకర్, అనుమాలా లక్ష్మినారాయణ, పూర్ణచందర్, మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన విద్యార్థులు అగ్గిమల్ల సతీష్. ఉపసర్పంచ్ వోడ్నాల శ్రీను, కుమార్, రమేశ్, బండి శ్రీను, సంజీవ్, నాగరాజు, రాము,. కవిత, సుమలత, శైలజ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్లకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలి...



సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేయనున్న ఆసరా పింఛన్లను పడకల్ గ్రామ ప్రజలు అర్హులైన వృద్ధులు,వితంతులు, వికలాంగులు తమ యొక్క ఆధార్ కార్డు,రేషన్ కార్డు, సదరన్ సర్టిఫికెట్,బ్యాంక్ పాస్ బుక్,పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో ఈనెల 22 నుంచి 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని పడకల్ గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేయనున్న ఆసరా పింఛన్ల పథకానికి అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా కోరారు.

## ఆసరా పింఛన్లకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలి...

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేయనున్న ఆసరా పింఛన్లకు తలకొండపల్లి మండల ప్రజలు అర్హులైన వృద్ధులు,వితంతులు, వికలాంగులు తమ యొక్క ఆధార్ కార్డు,రేషన్ కార్డు, సదరన్ సర్టిఫికెట్,బ్యాంక్ పాస్ బుక్,పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో ఈనెల 22 నుంచి 30వ తేదీలోపు నేరుగా మండల కేంద్రము లో దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేయనున్న ఆసరా పింఛన్ల పథకానికి అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని డోకూరి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా కోరారు.

# విద్యా సేవలో విశిష్టతకు గుర్తింపు గౌరవ డాక్టరేట్

**26 ఏండ్ల విద్యా సేవలకు సదానందం గౌడ్‌కు అరుదైన గౌరవం**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



కల్వకుర్తి పట్టణానికి చెందిన సామాజిక విద్యావేత్త, పర్యావరణ పరిరక్షకుడు, తెలంగాణ ఉద్యమకారుడు అయిల్ సదానందం గౌడ్‌కు యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ మరియు భారతీయ విద్యా భవన్, చెన్నై ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ అవార్డు లభించడం పట్ల విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థులు, ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత 26 ఏండ్లుగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తూ విద్యార్థుల్లో విద్యా విలువలు, క్రమశిక్షణ, సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యాబోధనతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ప్రస్తుతం కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చరిత్ర అధ్యాపకునిగా సేవలందిస్తున్నారు. తలకొండపల్లి మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన సదానందం గౌడ్ చిన్ననాటి నుంచే చదువులో ప్రతిభ కనబరిచారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఏ, ఎంఫిల్, బీఈడ్, సెట్ పూర్తి చేసి విద్యారంగంలో అడుగుపెట్టారు. హాస్టల్ జీవితం తనను తీర్చిదిద్దిందని, పేదరికమే తనకు పోరాట స్ఫూర్తిని ఇచ్చిందని ఆయన పేర్కొంటుంటారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం గ్రామాల వారీగా తిరుగుతూ అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించి ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడంలో విశేష కృషి చేశారు. పేద కుటుంబాలకు చెందిన అనేక మంది విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చడంలో ఆయన పాత్ర విశేషం. తన శిష్యుల్లో పలువురు ఉపాధ్యాయులు, లెక్చరర్లు, పోలీసు అధికారులు, న్యాయవాదులు, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులుగా ఎదిగారు. పర్యావరణ పరిరక్షణలోనూ ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలను గ్రీన్ కాలేజీగా తీర్చిదిద్దుతూ వందలాది మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తున్నారు. మొక్కలను పిల్లల్లా పెంచుకోవాలని విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తూ పర్యావరణ చైతన్యాన్ని విస్తరిస్తున్నారు. చెట్లు కాలిపోతే స్వయంగా నీళ్లు పోసి వాటిని కాపాడిన సంఘటనలు ఆయన పర్యావరణ ప్రేమకు నిదర్శనంగా నిలిచాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా అయిల్ సదానందం గౌడ్ కీలకపాత్ర పోషించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థి నాయకుడిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం తర్వాత కల్వకుర్తి జేఏసీ చైర్మన్‌గా కొనసాగింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దీక్షలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తూ ఉద్యమ చైతన్యాన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరించారు. దక్షిణ తెలంగాణలోనే అత్యధికంగా 175 రోజుల పాటు తెలంగాణ దీక్ష శిబిరాన్ని నిర్వహించిన నాయకుల్లో ఆయన ఒకరు. సామాజిక చైతన్య కార్యక్రమాల్లో భాగంగా మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్, చాకలి ఐలమ్మ వంటి మహనీయులపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహిస్తూ యువతలో సామాజిక స్పృహ పెంపొందిస్తున్నారు. విద్య, ఉద్యమం, పర్యావరణ పరిరక్షణ రంగాల్లో చేసిన సేవలకు గుర్తింపుగా ఆయనకు ఇప్పటికే పలు అవార్డులు లభించాయి. 2022లో ఉత్తమ లెక్చరర్ అవార్డు, 2023లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డు, 2024లో ఉత్తమ లెక్చరర్ అవార్డు సహా పలు సన్మానాలు అందుకున్నారు. ఇప్పుడు గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల కల్వకుర్తి ప్రాంత ప్రజలు, విద్యార్థులు, సామాజికవేత్తలు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు సన్మానించి అభినందనలు తెలుపుతున్నారు.

## ఎండ కాలం లో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి కాంగ్రెస్ నాయకులు అజీజ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వేసవి కాలం ముగిసే సమయంలో రోజు రోజుకు ఎండలు విపరీతంగా పెరుగుతున్నాయి అని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప సర్పంచ్ అజీజ్ అన్నారు. వేసవిలో పలు జాగ్రత్తలు పాటించాలని బయటకు వెళ్లేటప్పుడు గొడుగు లేదా టోపీ ధరించాలని మంచినీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, ఓ ఆర్ ఎస్ లాంటి ద్రవాలను తీసుకోవాలి అన్నారు.

**మధ్యాహ్నం వేళ అవసరం ఉంటేనే బయటికి వెళ్లాలి**

వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప డాక్టర్లను సంప్రదించాలి అని తాజా పండ్లు పోషకాలు తీసుకోనీ జాగ్రత్తగా ఉండాలని ఉప సర్పంచ్ అజీజ్ అన్నారు.

## విధుల పట్ల మున్సిపాలిటీ సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదు...



**కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్...**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

విధుల పట్ల మున్సిపాలిటీ సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదని కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలోని వివిధ ఛాంబర్ లను చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,22వ వార్డు కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఎంత మంది రెగ్యులర్,ఔట్ సోర్సింగ్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు వారి హాజరు శాతం పట్టికను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. మున్సిపాలిటీ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించి ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్యాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కరెంటు స్తంభం పడి బాలిక మరణం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

మాడ్గుల మండలం పకీరతండా గ్రామపంచాయతీ పరిధిలోని బాలు తండాలో విషాద ఘటన చోటుచేసుకుంది. కరెంట్ స్తంభం పడి జటావత్ వైష్ణవి (15) అనే బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. తండాలో తీవ్ర విషాదాన్ని నింపింది. స్థానిక గిరిజనులు తెలిపిన వివరాల ప్రకారం. విద్యుత్ సిబ్బంది కరెంటు వైర్లకు అడ్డంగా ఉన్న కొబ్బరి చెట్టును తొలగించే పనులు చేపట్టారు. ఈ క్రమంలో చెట్టు రెండు విద్యుత్ స్తంభాల మధ్య పడిపోయింది. అదే సమయంలో ఇంట్లో ఉన్న వైష్ణవి బయటకు రావడంతో ఒక్కసారిగా కరెంటు స్తంభం ఆమెపై పడింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతురాలికి తండ్రి చందు, తల్లి సంధ్యతో పాటు మరో ముగ్గురు సోదరిలు ఉన్నట్లు తండా గిరిజనులు పేర్కొన్నారు. ఘటనతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# తేమ శాతం తో మిల్లుల వద్ద నిలువుదోపిడీ..

**చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు**

**మిల్లులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తెలంగాణలో వరి రైతుల ఆవేదన రోజురోజుకీ పెరుగుతోంది. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్దకు వస్తున్న రైతులు "తరుగు" పేరుతో భారీ కోతలకు గురవుతున్నారు. క్వింటాలుకు 12 నుండి 13 కిలోల వరకు ధాన్యాన్ని తగ్గిస్తూ దళారులు, కొందరు రైస్ మిల్లర్లు రైతుల శ్రమను దోచుకుంటున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర కల్పిస్తున్నామని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా తేమ శాతం, నాణ్యత, గింజ బలం వంటి సాకులతో ధాన్యంపై అధికంగా తరుగు విధిస్తూ రైతులను ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యంలో తేమ శాతం నిర్ణీత పరిమితిలో ఉంటే ఎలాంటి తరుగు తీయకూడదు. స్వల్ప తేమ ఉన్నా గరిష్ఠంగా 4 నుండి 5 కిలోల వరకు మాత్రమే మినహాయింపు ఇవ్వవచ్చు. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం క్వింటాలుకు 12-13 కిలోల వరకు కోతలు విధిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు.

రాత్రింబగళ్లు కష్టపడి పండించిన పంటను మార్కెట్‌కు తీసుకొస్తే. తరుగు పేరుతో మా లాభం మొత్తం మిల్లర్ల ఖాతాలోకి వెళ్తోంది. ప్రశ్నిస్తే ధాన్యం తీసుకోమంటూ బెదిరిస్తున్నారు" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దోపిడీ ఎలా జరుగుతోంది?

ధాన్యంలో తేమ ఎక్కువగా ఉందని ఆరోపణలు

గింజ బలహీనంగా ఉందని సాకులు

పొట్టు ఎక్కువగా ఉందని కోతలు

మధ్యవర్తుల ద్వారా బలవంతపు తరుగు

ఒక ఎకరానికి సగటున 25 నుండి 30 క్వింటాళ్ల దిగుబడి వస్తే, క్వింటాలుకు 12 కిలోల తరుగు పేరుతో ఒక్కో రైతు 3 నుండి 4 క్వింటాళ్ల వరకు ధాన్యాన్ని కోల్పోతున్న పరిస్థితి నెలకొంది. మద్దతు ధర ప్రకారం చూస్తే ఒక్కో రైతుకు వేల రూపాయల నష్టం వాటిల్లుతోంది.

**అధికారులపై విమర్శలు**

కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించేందుకు అధికారులు ఉన్నప్పటికీ, తనిఖీలు కేవలం నామమాత్రంగానే జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. మిల్లుల వద్ద జరుగుతున్న అక్రమాలపై అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు.

**రైతుల డిమాండ్లు:**

కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద నిరంతర నిఘా ఏర్పాటు చేయాలి

అక్రమంగా తరుగు తీసే మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

ప్రతి గింజను ప్రభుత్వమే బాధ్యతగా కొనుగోలు చేయాలి

రైతులకు సకాలంలో చెల్లింపులు జరగాలి

అన్నదాత శ్రమకు సరైన గౌరవం దక్కాలంటే "రైతు రాజకీయం" కాదు.. నిజమైన "రైతు రాజ్యం" తీసుకురావాల్సిన అవసరం ఉందని రైతు సంఘాలు పేర్కొంటున్నాయి.





## ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణాలకు చేయూత



**టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పలవెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

అమనగల్ మున్సిపల్ పరిధిలోని మూర్తుజపల్లి కి చెందిన గండికోట యాదయ్య తండ్రి పేరు దశరథం, గోవుల జంగయ్య తండ్రి పేరు రామచంద్రయ్య, ఓట్స్ శేఖర్ తండ్రి పేరు అంజయ్య, నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడం తో కౌన్సిలర్ పాపిశెట్టి రాము ద్వారా రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మ న్ ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా వెంటనే స్పందించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా సిమెంట్ సిమెంట్ ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, వార్డ్ కౌన్సిలర్ కాలే యశోదమ్మ, కాలే విక్రమ్, వరికుప్పల బాబు గండికోట వీరేష్ గండికోట శ్రీను గోగుల శ్రీనుతదితరులు పాల్గొన్నారు

# కొనసాగుతున్న ఉప్పల వెంకటేష్ ఉచిత అంబాలి కేంద్రం




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మున్సిపల్ కేంద్రంలోని ప్రధాన బస్టాండ్ ప్రయాణికుల ప్రాంగణం వద్ద ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఉచిత అంబాలి కేంద్రం కొనసాగుతోంది. వేసవిలో ప్రయాణికులకు, స్థానికులకు దాహార్తిని తీర్చడం మరియు ఎండ వేడిమి నుంచి ఉపశమనం కలిగించడం కోసం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో మార్చి 16వ తేదీ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసి నేటికీ 68 రోజులు గా ప్రయాణికులకు అంబాలిని పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులు మాట్లాడుతూ ఉచిత అంబాలి కేంద్రాన్ని ఏర్పాటుచేసి ఎండ ఉపశమనం కోసం దాహార్తిని తీర్చుతున్న ఉప్పల వెంకటేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# హోండా నుంచి జెడ్ఆర్-వీ మాడల్.. ప్రారంభ ధర రూ.11.99 లక్షలు

**న్యూఢిల్లీ :** జపాన్‌కు చెందిన ఆటోమొబైల్ దిగ్గజం హోండా..దేశీయ మార్కెట్లో ఎస్‌యూవీ విభాగాన్ని మరింత బలోపేతం చేయడంలో భాగంగా మరో మాడల్‌ను తీసుకొచ్చింది. ప్రీమియం ఎస్‌యూవీ జెడ్ఆర్-వీ మాడల్‌ను పరిచయం చేసింది. ఈ కారు ప్రారంభ ధర రూ.11.99 లక్షలుగా నిర్ణయించింది. ఈ సందర్భంగా హోండా కార్స్ ఇండియా లిమిటెడ్ సీఈవో, ప్రెసిడెంట్ తకాశి నకజిమా మాట్లాడుతూ..దేశీయ మార్కెట్లో మరింత పాగ వేయడానికి 2030 నాటికి మరో 10 కొత్త మాడళ్లను తీసుకురానున్నట్టు ప్రకటించారు.

## ఓపెన్‌కాస్ట్ గనుల్లో షిఫ్ట్ సమయాలు మార్చాలి

**వేసవి వేడి నుంచి కార్మికులను రక్షించాలని సీఅండ్ఎండీకి ఏఐటీయూసీ లేఖ**

**తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని కొరిమి రాజ్‌కుమార్ డిమాండ్**

**అగ్నిధార న్యూస్ ,( రామగుండం):**

సింగరేణిలో నెలకొన్న తీవ్రమైన వేసవి వేడి దృష్ట్యా ఓపెన్‌కాస్ట్ గనులు, సర్ఫేస్ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులను రక్షించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్--ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ యాజమాన్యానికి లేఖ రాశారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు కార్మికుల ఆరోగ్యం, భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. అత్యధిక వేడి ఉండే సమయాల్లో పనులు తగ్గించేలా షిఫ్ట్ సమయాలను మార్చాలని సూచించారు. అన్ని పని ప్రదేశాల్లో తగినంత తాగునీరు, చల్లటి నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో కార్మికులకు తగిన విశ్రాంతి విరామాలు కల్పించడంతో పాటు షెడ్లు, విశ్రాంతి గదులు, వేడి నుంచి రక్షణ కల్పించే ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో కూడా తీవ్ర వేసవి పరిస్థితుల్లో యాజమాన్యం ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టిందని గుర్తుచేస్తూ, ప్రస్తుత పరిస్థితుల్లోనూ అదే విధంగా చర్యలు తీసుకుని కార్మికుల ప్రాణాలను కాపాడాలని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తోందని కొరిమి రాజ్‌కుమార్ తెలిపారు.

# లక్ష్మీనగర్‌లో పారిశుధ్యం, పార్కింగ్ సమస్యల పరిష్కారానికి వ్యాపారులు సహకరించాలి

**రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి సూచన**
**వ్యాపార సంస్థల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం**

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

ప్రధాన వ్యాపార కేంద్రంగా ఉన్న లక్ష్మీనగర్‌లో పారిశుధ్యం, పార్కింగ్ సమస్యల పరిష్కారానికి వ్యాపారులు సహకరించాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు. శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో లక్ష్మీనగర్, కళ్యాణ్‌నగర్ వ్యాపార సంస్థల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ లక్ష్మీనగర్‌లో రోజుకు రెండు పూటలా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నప్పటికీ కొంతమంది మళ్లీ రోడ్లపై చెత్త వేస్తున్నారని అన్నారు. ప్రతి దుకాణం ఎదుట చెత్త బకెట్లు ఏర్పాటు చేసి అందులోనే చెత్త వేయాలని సూచించారు.

ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్‌ఠాకూర్ చొరవతో రూ.34 కోట్ల వ్యయంతో రోడ్ల విస్తరణ పనులు చేపట్టి విశాలమైన రహదారులు నిర్మించినప్పటికీ, దుకాణాల బయట మెటీరియల్ ఉంచడం, వాహనాలను రోడ్లపైనే పార్క్ చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. లక్ష్మీనగర్‌లో మూడు ప్రాంతాల్లో ప్రత్యేక పార్కింగ్ స్థలాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నిషేధిత ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని సూచించారు. పార్కింగ్ నియంత్రణ కోసం మార్కింగ్ లైన్లు వేయాలని, మున్సిపల్ చెత్త వాహనాలు



వచ్చినప్పుడు సమాచారం అందించేందుకు మైక్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని వ్యాపారులు కోరారు. వ్యాపార అభివృద్ధికి నగర పాలక సంస్థ మరింత సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు వ్యాపారులు సహకరించాలని కోరారు.

ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ, ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, టీపీఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, కార్పొరేటర్లు మేకల సమ్మయ్య, చిదురాల నాగరాజు, ముస్తఫా, ధూళికట్ట సతీష్, నాయకులు రాజేందర్, మహేష్, అశోక్‌రావు, రాజేష్ శర్మ, రామస్వామి, సారయ్య, రవీంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళపై దాడి దారుణం

**నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి**
**: డా. మార్షల్ దుర్గం నగేష్**

**అగ్నిధార న్యూస్ ,(ధర్మపురి):**




ధర్మపురిలో దళిత మహిళపై కులం పేరుతో దూషిస్తూ దాడి చేయడం అమానుషమని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ ఖండించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ధర్మపురి మండల కేంద్రంలోని గోదావరి ఒడ్డున తాత్కాలికంగా వ్యాపారం నిర్వహిస్తున్న దళిత మహిళపై కొంతమంది దాడికి పాల్పడిన ఘటనపై ఆయన స్పందించారు. కులం పేరుతో అవమానిస్తూ, దాడి చేసి తీవ్రంగా గాయపరచడం దారుణమన్నారు. బాధితురాలికి చెవి తెగిపోవడంతో పాటు చేతులకు తీవ్ర గాయాలు కావడం బాధాకరమని పేర్కొన్నారు.

దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం మరింత కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఘటనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి నిందితులను వెంటనే రిమాండ్‌కు పంపాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు పూర్తి రక్షణ కల్పించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను సమతా సైనిక దళ్ ఎట్టి పరిస్థితుల్లో సహించబోదని డా. మార్షల్ దుర్గం నగేష్ స్పష్టం చేశారు.

# అక్రిడిటేషన్ కార్డులు అందరికీ అందేలా వేగవంతం చర్యలు..



**తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో తీర్మానం.**
**నవంబర్‌లో వార్షికోత్సవ సభ నిర్వహణకు ప్రత్యేక కమిటీ**

**అగ్నిధార న్యూస్,(హైదరాబాద్):**

తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం శుక్రవారం సికింద్రాబాద్ లోని పద్మిని హోటల్ లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి హాజరైన జర్నలిస్టులు పలు కీలక అంశాలపై చర్చించి ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకులు కట్కూరు మల్లేష్, ఆరెల్లి మల్లేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం, అక్రిడిటేషన్ కమిటీల్లో అసోసియేషన్ ప్రతినిధులకు స్థానం కల్పించడం, రాష్ట్ర కమిటీలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టు వివరాలను సేకరించడం వంటి అంశాలపై సమావేశంలో తీర్మానాలు చేశారు. జిల్లాల వారీగా సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించారు. నవంబర్‌లో నిర్వహించనున్న వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ ఆహ్వాన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆహ్వాన కమిటీ చైర్మన్‌గా ఎల్ల సంతోష్ కుమార్, వైస్ చైర్మన్‌గా ఇడపాక సురేష్ కుమార్, కోశాధికారిగా నెమ్రాది వెంకన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కోసినోల్ల అరుణ్‌ను నియమించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న,రాష్ట్ర నాయకులు డా, దుర్గం నగేష్, కుంటోల్ల వెంకటస్వామి, ఈరోళ్ల పురుషోత్తం,చుంచు బాబు,తెడ్డు సాయిలు, మహేందర్, ఈ సురేష్,వెంకన్న, సాయిరాం ఈదునూరి మహేష్ తోపాటు,వివిధ జిల్లాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడికి రూ.5 కోట్ల ఆర్థిక భరోసా కల్పించాలి

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసిన డా॥ మార్షల్ దుర్గం నగేష్**
**సమాన ఆర్థిక హక్కులతోనే సామాజిక న్యాయం సాధ్యం**


**అగ్నిధార న్యూస్ ,( రామగుండం):**

దేశ సంపదలో ప్రతి పౌరుడికి సమాన వాటా కల్పిస్తూ రూ.5 కోట్ల ఆర్థిక భరోసా పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా॥ మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు ప్రత్యేక విధానాలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ, కార్పొరేట్ ఆస్తులను ప్రజల అభ్యున్నతికి వినియోగించాలని సూచించారు. పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు భూములు, ఆస్తులు, షేర్లు, ఇతర వనరులను అందించి ఆర్థికంగా బలోపేతం చేయాలని కోరారు."దేశ సంపదను మన పూర్వీకులు నిర్మించారు. ఆ సంపదపై ప్రతి పౌరుడికీ సమాన హక్కు ఉంది. ప్రభుత్వాలు సంకల్పిస్తే ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడం సాధ్యమే" అని డా॥ నగేష్ పేర్కొన్నారు.అనాథలు, నిరుపేదలు, వృద్ధులకు ప్రత్యేక ఆర్థిక భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కుల, మత, సామాజిక అసమానతలను తొలగిస్తూ సమాన అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.ప్రజల జీవన ప్రమాణాలను పెంచే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టాలని డా॥ మార్షల్ దుర్గం నగేష్ విజ్ఞప్తి చేశారు.

# నేడు పెద్దపల్లికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు కొంకటి లక్ష్మీనారాయణ రాక

**బాధిత కుటుంబాలు వినతిపత్రాలు అందజేయవచ్చని సూచన**

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు కొంకటి లక్ష్మీనారాయణ ఈ నెల 23న పెద్దపల్లికి రానున్నారు. ఉదయం 10 గంటలకు పెద్దపల్లికి చేరుకుని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో బస చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దళిత సంఘాల నాయకులు, ఇతర కులాల వేధింపులకు గురవుతున్న ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు కమిషన్ సభ్యుడిని కలిసి తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలు అందజేయవచ్చని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొనే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్టు బొంకూరి మధు ఒక ప్రకటనలో తెలిపారు.

# బోనాల పండగకు ఆహ్వానం



**అగ్నిధార న్యూస్**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెద్దమ్మ, మంకాలమ్మ, దుర్గమ్మ గ్రామదేవతల కళ్యాణ వార్షికోత్సవ బోనాల పండగకు హాజరై గ్రామదేవతలను దర్శించుకోవాలని కోరుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డికి నిర్వాహకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొంపెల్లి కరుణాకర్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగుల రాజు జగదేవపూర్ ముదిరాజ్ సంఘం కుల పెద్దలు రాగుల రాజయ్య, కొంపెల్లి కృష్ణ,రాగుల నర్సింలు రాగుల బాలనరసయ్య కొంపెల్లి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందిస్తా



**నష్టపోయిన రైతులను ఆదుకుంటాం..**
**ధాన్యం కాలిపోయిన సంఘటన బాధాకరం..**
**రైతుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంటుంది..**
**ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ..**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి**

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి గాంధీనగర్ లో నిన్న గురువారం ప్రమాదవశాత్తు వారి ధాన్యంతో పాటు, పంట పొలం దగ్ధమైన సందర్భంగా నష్టపోయిన తోట రామకృష్ణ, తోట రాకేష్ రైతుల వరి ధాన్యం కుప్పలను ఘటన స్థలాన్ని పరిశీలించి బాధితులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు .. కొంత నగదు సహాయం అందించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి గాంధీనగర్లో రైతు సోదరులైన తోట రాకేష్ కొంత వరి ధాన్యం రామకృష్ణ రైతుది కొంత పంట పొలం దగ్గం అవడం బాధాకరం అని ఆ ఇద్దరి రైతులను ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని వరి ధాన్యం కాలిపోయిన రైతు సోదరులు అధైర్య పడవద్దని నష్టపరిహారం సంబంధించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందించేలా కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉందని ప్రతీ ధాన్యం గింజ కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం మేము తీసుకుంటున్నామని గుర్తు చేశారు. గాంధీనగర్ లో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారికి తోడుగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, నూగిళ్ల మల్లయ్య స్థానిక కౌన్సిలర్, నాంసాని శ్రీనివాస్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బీఐ ఉద్యోగుల సమ్మె వాయిదా

**న్యూఢిల్లీ :** దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ ఉద్యోగుల సమ్మె వాయిదాపడింది. పలు డిమాండ్లను నేరవేర్చాలని డిమాండ్‌చేస్తూ ఈ నెల 25 నుంచి 26 వరకు రెండు రోజుల పాటు సమ్మె చేయనున్నట్టు గతంలో ఉద్యోగ సంఘాలు ప్రకటించాయి. కానీ, ఈ సమ్మెను వాయిదావేస్తున్నట్టు ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ ప్రకటించడంతో బ్యాంకింగ్ కార్యకలాపాలు యథావిధిగా సాగనున్నాయి. ఈ విషయాన్ని బ్యాంక్ ఒక ప్రకటనలో వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని శాఖలు తెరిచివుండనున్నాయని,

# ముదిరాజ్ కులదైవాల కళ్యాణ మహోత్సవం



**ముదిరాజుల కుల సంఘం నాయకులు ముదిరాజ్ కుల పెద్దలు రాగుల రాజయ్య**
**ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు రాగుల రాజు**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట**

జిల్లా జగదేవపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ కులదైవాలు పెద్దమ్మతల్లి, మంకాలమ్మ అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తుల రద్దీ నెలకొనగా, ప్రత్యేక పూజలు, సంప్రదాయ కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ముందుగా పెద్దమ్మ దేవాలయం వద్ద ఒగ్గు కళాకారులు పెద్దిరాజు--పెద్దమ్మ కళ్యాణాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దమ్మతల్లి కళ్యాణాన్ని రాగుల మల్లేశం దంపతులు నిర్వహించారు. అనంతరం అగ్నిగుండాలు, పట్నాలు, ఒగ్గు కళాకారుల నృత్యాలు, శివసత్తుల శిగాలతో ఉత్సవాలు భక్తులను ఆకట్టుకున్నాయి. తదుపరి మహంకాలమ్మ అమ్మవారికి వైభవంగా కళ్యాణ కార్యక్రమాలు నిర్వహించగా, మాంకాలమ్మ కళ్యాణాన్ని కొంపెల్లి కృష్ణ దంపతులు నిర్వహించారు. భక్తుల హారతులు, మంగళవాయిద్యాల నడుమ కళ్యాణ వేడుకలు ఘనంగా సాగాయి. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ పెద్దలు రాగుల రాజయ్య, కొంపెల్లి కృష్ణ, రాగుల నర్సింహులు, రాయరం చంద్రయ్య, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాగుల రాజు, గ్రామ అధ్యక్షుడు కోనమైన బాలయ్య, రిపోర్టర్ బలరాం, కోశాధికారి బాల్ నరసయ్య, ఇమ్మడి జహంగీర్ ఆరె కనకయ్య,ముదిరాజ్ సంఘ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ కులదైవాల కళ్యాణ మహోత్సవం



**ముదిరాజుల కుల సంఘం నాయకులు ముదిరాజ్ కుల పెద్దలు రాగుల రాజయ్య**
**ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు రాగుల రాజు**

**అగ్నిధార న్యూస్**

సిద్దిపేట జిల్లా జగదేవపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ కులదైవాలు పెద్దమ్మతల్లి, మంకాలమ్మ అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తుల రద్దీ నెలకొనగా, ప్రత్యేక పూజలు, సంప్రదాయ కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.


ముందుగా పెద్దమ్మ దేవాలయం వద్ద ఒగ్గు కళాకారులు పెద్దిరాజు--పెద్దమ్మ కళ్యాణాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దమ్మతల్లి కళ్యాణాన్ని రాగుల మల్లేశం దంపతులు నిర్వహించారు. అనంతరం అగ్నిగుండాలు, పట్నాలు, ఒగ్గు కళాకారుల నృత్యాలు, శివసత్తుల శిగాలతో ఉత్సవాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

తదుపరి మహంకాలమ్మ అమ్మవారికి వైభవంగా కళ్యాణ కార్యక్రమాలు నిర్వహించగా, మాంకాలమ్మ కళ్యాణాన్ని కొంపెల్లి కృష్ణ దంపతులు నిర్వహించారు. భక్తుల హారతులు, మంగళవాయిద్యాల నడుమ కళ్యాణ వేడుకలు ఘనంగా సాగాయి.

ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ పెద్దలు రాగుల రాజయ్య, కొంపెల్లి కృష్ణ, రాగుల నర్సింహులు, రాయరం చంద్రయ్య, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాగుల రాజు, గ్రామ అధ్యక్షుడు కోనమైన బాలయ్య, రిపోర్టర్ బలరాం, కోశాధికారి బాల్ నరసయ్య, ఇమ్మడి జహంగీర్ ఆరె కనకయ్య,ముదిరాజ్ సంఘ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## విస్తరణ బాటలో ప్యారడైజ్

**హైదరాబాద్ :** ప్యారడైజ్ బిర్యానీ విస్తరణ బాట పట్టింది. వచ్చే మూడేండ్లకాలంలో దేశవ్యాప్తంగా మరో 100 అవుట్‌లెట్లను తెరువనున్నట్టు కంపెనీ ఎండీ, సీఈవో అభిక్ మిత్రా తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌తోపాటు బెంగళూరు, చెన్నైలలో 57 అవుట్‌లెట్లు ఉండగా, వచ్చే మూడేండ్లకాలంలో బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, పుణె, న్యూఢిల్లీ, ముంబై మార్కెట్లోకి ప్రవేశించనున్నట్టు ప్రకటించారు. ఇందుకోసం 100 అవుట్‌లెట్లను తెరువడానికి రూ.100 కోట్ల వరకు పెట్టుబడిగా పెడుతున్నట్టు చెప్పారు.



# పెద్ది ఐటమ్ సాంగ్.. ప్రోమో అదుర్స్..!


రామ్ చరణ్ హీరోగా వస్తోన్న రూరల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్ది. ఈ మూవీ కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రంలో చెర్రీ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కనిపించనుంది. బుచ్చిబాబు డైరెక్షన్‌లో వస్తోన్న ఈ సినిమా జూన్ 4న థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ కాగా.. సూపర్ హిట్ ఖాయమంటూ మెగా ఫ్యాన్స్ ఫుల్ జోష్‌లో ఉన్నారు. అంతేకాకుండా ఈ మూవీ ఓ స్పెషల్ సాంగ్ కూడా ఉందని మేకర్స్ ప్రకటించారు. ఈ ఐటమ్ సాంగ్ కోసం చాలా మంది హీరోయిన్ల పరిశీలించిన మేకర్స్.. చివరికీ కోలీవుడ్ బ్యూటీ శృతిహాసన్‌ను ఎంపిక చేశారు. ఈ సాంగ్‌లో రామ్ చరణ్ సరసన శృతిహాసన్ స్టెప్పులు వేయనుంది. తాజాగా ఈ పాటకు సంబంధించిన ప్రోమోను మేకర్స్ రిలీజ్ చేశారు. హల్లల్లో హల్లల్లో అంటూ సాగే ఈ పాట ప్రోమో చూస్తుంటే మెగా ఫ్యాన్స్‌ను ఊపేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ ఫుల్ సాంగ్‌ను మే 23న భోపాల్‌లో జరగనున్న ఈవెంట్‌లో రిలీజ్ చేయనున్నారు.

# కోలీవుడ్‌లోకి జాన్వీ కపూర్ గ్రాండ్ ఎంట్రీ .. యువ హీరోతో జత కట్టడంపై భారీ బజ్!



బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ నటి జాన్వీ కపూర్ ఇప్పుడు దక్షిణాది చిత్రసీమలో తన ప్రస్థానాన్ని మరింత విస్తరించే దిశగా అడుగులు వేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దివంగత అతిలోక సుందరి శ్రీదేవి వారసురాలిగా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన జాన్వీ, ఇప్పటికే టాలీవుడ్‌లో దేవర, పెద్ది సినిమాలతో ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ఇప్పుడు ఆమె తమిళ చిత్రసీమలోకి అడుగుపెట్టబోతున్నారనే వార్త సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. తాజా సమాచారం ప్రకారం, విలక్షణ నటుడు విక్రమ్ కుమారుడు, యువ హీరో ధృవ్ విక్రమ్ సరసన జాన్వీ నటించే అవకాశం ఉన్నట్లు కోలీవుడ్‌లో బలమైన ప్రచారం జరుగుతోంది. ఈ ఇద్దరు స్టార్ కిడ్స్ తొలిసారి ఒకే చిత్రంలో జంటగా కనిపించబోతుండటంతో ప్రాజెక్ట్‌పై అంచనాలు పెరుగుతున్నాయి. ధ్రువ్ విక్రమ్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఆయన తదుపరి చిత్రాన్ని యువ దర్శకుడు గణేష్ కే బాబు తెరకెక్కించనున్నట్లు సమాచారం. గతంలో యూత్‌కు బాగా కనెక్ట్ అయిన రొమాంటిక్ కథలతో ఆకట్టుకున్న దర్శకుడు, ఈసారి కూడా ప్రేమ, భావోద్వేగాలు, యాక్షన్ అంశాలను కలిపిన ఒక యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కథను నేటి యువతకు దగ్గరయ్యేలా రూపొందిస్తున్నారని, ఇందులో ప్రేమకథతో పాటు బలమైన భావోద్వేగ అంశాలు కూడా ఉండనున్నాయని టాక్ వినిపిస్తోంది. జాన్వీ గ్లామర్ ఇమేజ్‌తో పాటు ధ్రువ్ నటన శైలిని దృష్టిలో పెట్టుకుని కథను డిజైన్ చేసినట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. అలాగే ఈ చిత్రానికి భారీ నిర్మాణ విలువలు ఉండనున్నాయని సమాచారం. ప్రముఖ నిర్మాణ సంస్థ ఈ ప్రాజెక్ట్‌ను గ్రాండ్ స్కేల్‌లో నిర్మించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. విజువల్స్, మ్యూజిక్, టెక్నికల్ అంశాల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా సినిమాను రూపొందించాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని టాక్. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. స్క్రిప్ట్ ఫైనలైజేషన్, లొకేషన్ ఎంపిక వంటి పనులు చివరి దశకు చేరుకున్నాయని సమాచారం. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా ఆసక్తికర అంశం ఏమిటంటే.. ఈ సినిమాను కేవలం తమిళ భాషకే పరిమితం చేయకుండా మల్టీ-లాంగ్వేజ్ విడుదల దిశగా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. తమిళంతో పాటు తెలుగు, హిందీ భాషల్లో కూడా ఒకేసారి విడుదల చేసే అవకాశాలను మేకర్స్ పరిశీలిస్తున్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

# సత్యదేవ్ కొత్త సినిమా.. 'సమవర్తి' ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్!



టాలీవుడ్ నటుడు సత్యదేవ్ సరికొత్త యాక్షన్ మోడ్‌లోకి మారిపోయాడు. ఆయన హీరోగా నటిస్తున్న 16వ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ తాజాగా వచ్చింది. ఈ చిత్రానికి 'సమవర్తి' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేస్తూ మేకర్స్ అదిరిపోయే ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'ఆరంభం' ఫేమ్ అజయ్ నాగ్ వి. దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుండగా.. ఈ చిత్రాన్ని ఒక పవర్‌ఫుల్ ఎకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు మేకర్స్. తాజాగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సత్యదేవ్ చేతిలో గొడ్డలి పట్టుకుని, మునుపెన్నడూ చూడని రీతిలో ఊరమాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలను భారీగా పెంచేశారు. ఒక వైల్డ్ రైడ్‌లా సాగే ఈ కథలో సత్యదేవ్ పాత్ర ఎంతో వైవిధ్యంగా ఉండబోతోందని చిత్రబృందం పేర్కొంది. రుద్ర పిక్చర్స్ మరియు పంచభూత అఫీషియల్ బ్యానర్లపై జక్కిడి శివ, శశిధర్ సంయుక్తంగా ఈ హై-బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ వైల్డ్ యాక్షన్ థ్రిల్లర్‌లో దిలీష్ పోతన్, రాజీవ్ కనకాల, రవీంద్ర విజయ్ తదతర నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# కేన్స్‌లో మరోసారి మెరవనున్న ఐశ్వర్య రాయ్.. రూమర్లకు చెక్ పెట్టిన మాజీ ప్రపంచ సుందరి!



ప్రపంచ సినీ అభిమానుల దృష్టిని ఆకర్షించే ప్రతిష్ఠాత్మక కేన్స్ చలనచిత్రోత్సవం ప్రతి ఏడాది ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ వేడుకల్లో బాలీవుడ్ స్టార్ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ ఎప్పుడూ తన ప్రత్యేక శైలి, అద్భుతమైన దుస్తులతో అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటారు. అయితే ఈసారి ఆమె కేన్స్ వేడుకలకు హాజరుకావడం లేదంటూ గత కొద్ది రోజులుగా సామాజిక మాధ్యమాల్లో పలు వార్తలు వైరల్ అయ్యాయి. ఈ ప్రచారంతో అభిమానుల్లో నిరాశ నెలకొనగా, ఇప్పుడు ఆ ఊహాగానాలకు ఐశ్వర్య స్వయంగా తెరదించారు. తాజాగా ఆమె తన కుమార్తెతో కలిసి ఫ్రాన్స్‌కు బయల్దేరినట్లు సమాచారం . దీంతో కేన్స్ చలనచిత్రోత్సవం చివరి రోజు కార్యక్రమాల్లో ఆమె పాల్గొననున్నట్లు స్పష్టత వచ్చింది. ఈ వార్తతో అభిమానుల్లో మళ్లీ ఉత్సాహం నెలకొంది. ప్రతీ ఏడాది ఒక ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్ తరఫున కేన్స్ వేదికపై సందడి చేసే ఐశ్వర్య, ఈసారి ఆ బ్రాండ్‌కు సంబంధించిన ప్రచార కార్యక్రమాల్లో కనిపించకపోవడంతో అనేక సందేహాలు వ్యక్తమయ్యాయి. ఆమె స్థానంలో బాలీవుడ్ నటి అలియా భట్ పాల్గొననున్నారంటూ కూడా వార్తలు వినిపించాయి. దీంతో ఐశ్వర్య అభిమానులు నిరాశ వ్యక్తం చేశారు. అయితే తాజాగా ముంబయి విమానాశ్రయంలో ఐశ్వర్య కనిపించడంతో ఆ వార్తలకు పూర్తిగా తెరపడింది. ఇప్పుడు ఆమె కేన్స్ రెడ్ కార్పెట్‌పై ఎలాంటి రూపంలో కనిపించనున్నారనే ఆసక్తి అభిమానుల్లో పెరిగింది. గతంలో ఎన్నో సందర్భాల్లో తన వినూత్నమైన ఫ్యాషన్ ఎంపికలతో ఆమె ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. 2002లో తొలిసారిగా కేన్స్ చలనచిత్రోత్సవానికి హాజరైన ఐశ్వర్య అప్పటి నుంచి ప్రతి ఏడాది తన ప్రత్యేక శైలితో ఆకట్టుకుంటూనే ఉన్నారు. ముఖ్యంగా గతేడాది భారతీయ సంప్రదాయానికి ప్రతీకగా చీరలో కనిపించిన ఆమె అందరి ప్రశంసలు అందుకున్నారు. నుదుటిపై సింధూరంతో కనిపిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె ప్రతి ఏడాది కేన్స్ వేదికపై చేసే సందడి ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతుంటుంది. ఇప్పుడు మరోసారి ఆమె రెడ్ కార్పెట్‌పై ఎలాంటి శైలితో అభిమానులను ఆకట్టుకుంటారో అన్న ఆసక్తి సినీ, ఫ్యాషన్ వర్గాల్లో నెలకొంది. అభిమానులు కూడా ఐశ్వర్య ప్రత్యేక లుక్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# సూర్యకు సెన్సేషనల్ కంబ్యాక్.. బాక్సాఫీస్‌పై దండయాత్ర రూ.300 కోట్ల క్లబ్‌లో చేరుతుందా?

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న భారీ కంబ్యాక్ ఎట్టకేలకు నిజమైంది. గత కొంతకాలంగా సరైన కమర్షియల్ బ్లాక్‌బస్టర్ కోసం ఎదురుచూస్తున్న సూర్యకు తాజాగా వచ్చిన 'కరుప్పు' చిత్రం ఆ లోటును పూర్తిగా తీర్చేసినట్టు కనిపిస్తోంది. తెలుగులో 'వీర భద్రుడు' పేరుతో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన మొదటి వారం ముగిసేలోపే ఈ సినిమా రికార్డు స్థాయి కలెక్షన్లు సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. సాధారణంగా పెద్ద సినిమాలు మొదటి వారంలో భారీ వసూళ్లు నమోదు చేయడం కొత్త విషయం కాదు. కానీ 'కరుప్పు' సాధించిన నంబర్లు మాత్రం ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రం కేవలం ఏడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్ల మార్క్‌ను దాటేసి మొత్తం రూ.207 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. దీంతో ఇది సూర్య కెరీర్‌లో ఇప్పటివరకు వచ్చిన చిత్రాల్లో అత్యంత వేగంగా భారీ వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచిందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు సూర్య కెరీర్‌లో ఎన్నో హిట్ చిత్రాలు వచ్చినా, ఈ స్థాయిలో భారీ ఓపెనింగ్స్‌తో పాటు స్థిరమైన వసూళ్లు రావడం అభిమానులను మరింత ఆనందంలో ముంచెత్తుతోంది. ముఖ్యంగా తమిళనాడులో సినిమా అద్భుతమైన రన్ కొనసాగిస్తుండగా, తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, కేరళతో పాటు ఓవర్సీస్ మార్కెట్లలో కూడా మంచి స్పందన లభిస్తోంది. వీకెండ్ తర్వాత కూడా వసూళ్లు బలంగా కొనసాగడం సినిమాకు ఉన్న బలమైన మౌత్ టాక్‌ను సూచిస్తోంది. ఇప్పుడు ట్రేడ్ విశ్లేషకుల దృష్టి మొత్తం సినిమా తదుపరి లక్ష్యంపై పడింది. ప్రస్తుతం 'కరుప్పు' రూ.300 కోట్ల గ్రాస్ మార్క్ వైపు దూసుకెళ్తోందని వారు అంచనా వేస్తున్నారు. ఇదే స్పీడ్ కొనసాగితే సూర్య కెరీర్‌లోనే కాదు, కోలీవుడ్‌లో కూడా మరో భారీ గ్రాసర్‌గా ఈ చిత్రం చరిత్ర సృష్టించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించగా, సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ సంగీతం అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. కథ, ఎమోషన్స్, యాక్షన్ అంశాలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కలిసి సినిమాను ప్రేక్షకులకు మరింత దగ్గర చేసినట్టు సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు అందరి చూపు ఒక్కటే ..'కరుప్పు' రూ.300 కోట్ల క్లబ్‌లో చేరుతుందా? లేక అంతకుమించి కొత్త రికార్డులకు శ్రీకారం చుడుతుందా అన్నది చూడాలి.



Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com